నిర్ణీత గడువులోగా గ్రీవెన్స్ వినతులను పరిష్కరించాలి : కలెక్టర్ డా. అంబేద్కర్

విశాలాంధ్ర-విజయనగరం: ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందే వినతులను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆదేశించారు. ఆర్‌డిఓలు, తాసిల్దార్లు, ఇతర రెవెన్యూ సిబ్బందితో మంగళవారం తమ ఛాంబర్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్రీవెన్స్ వినతుల పరిష్కారంపై సమీక్షించారు. పిజిఆర్ఎస్‌కు వచ్చే వినతుల పరిష్కారంలో అంత జాప్యం ఎందుకు జరుగుతోందని కలెక్టర్ ప్రశ్నించారు. వచ్చిన వినతులను క్షుణ్ణంగా పరిశీలించి, పూర్తి స్థాయి పరిష్కారం చూపాలని ఆదేశించారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంలో తీవ్ర జాప్యం చేస్తున్న తాసిల్దార్లపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ప్రభుత్వం విధించిన నిర్ణీత గడువుకు పదిరోజుల ముందుగానే ఆ సమస్యను పరిష్కరించి, తమకు నివేదిక పంపించాలని కలెక్టర్ ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్ఓ ఎస్.శ్రీనివాసమూర్తి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుధారాణి పాల్గొన్నారు.

చేపల ఉత్పత్తులను వినియోగదారులకు మరింత చేరువ చేయాలి

రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్యశాఖ కార్యదర్శి నాయక్

విశాలాంధ్ర-విజయనగరం: చేపల ఉత్పత్తులను వినియోగదారులకు మరింత చేరువ చేయాలని తద్వారా సగటు చేపల వినియోగం పెంచి స్వర్ణాంధ స్వర్ణాంధ్ర లక్ష్యాలను సాధించాలని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్యశాఖ కార్యదర్శి ఎంఎం.నాయక్ అధికారులకు సూచించారు. మంగళవారం ఆయన జిల్లాలోనివంగర మండలం లోని సంకిలి గ్రామం రూ.కోటితో నిర్మాణం చేస్తున్న ఆక్వాహబ్‌ను, రాజాం మండలంలోని బొద్దూరు గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మాణం చేస్తున్న లైవ్ ఫిష్‌వెండింగ్ యూనిట్‌లను క్షేత్ర పర్యటన ద్వారా పరిశీలన చేసారు. ఆయా యూనిట్‌ల లబ్ధిదారులతో ఆయన నేరుగా మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. యూనిట్‌ల గ్రౌండింగ్ పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేసారు. ఈకార్యక్రమంలో ఆయనతోపాటు జిల్లా మత్స్యశాఖ అధికారిణి ఎన్. నిర్మలాకుమారి, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ పి. ఏకలవ్య. మత్స్యశాఖ అధికారులు వెంకటేశ్వరరావు, ప్రసాద్ పాల్గొన్నారు.

శ్రీ పైడితల్లి ఆలయం వద్ద మహా అన్నప్రసాదం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్య దైవం శ్రీ పైడితల్లి అమ్మవారి జాతర మహోత్సవాలు నెలరోజులు పాటు అత్యంత వైభవంగా దేవస్థానం ఆధ్వర్యంలో జరిగిన సంగతి విదితమే.ఉత్సవాలు పూర్తయిన అనంతరం కార్తీక మాసం రెండవ మంగళవారం మూడు లాంతర్లు వద్ద ఉన్న చదురు గుడి దేవస్థానం ఇఓ డివివి ప్రసాదరావు పర్యవేక్షణలో భక్తులకు మహాన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఆలయంలో ఆలయం అర్చకులు ఏడిద వెంకటరమణ, పూజారి బంటుపల్లి వెంకట్రావుఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు.ఉదయం పైడితల్లి అమ్మవారికి స్నపనం, ప్రత్యేక అలంకరణలు చేసి పూజలు నిర్వహించారు.మధ్యాహ్నం అమ్మవారికి నివేదన అనంతరం అమ్మవారి ప్రసాదంగా మోహాన్ని దానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఇఓ ప్రసాదరావు, రోటరిక్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్, ప్రముఖ వైద్యులు మళ్ళవేంకటేశ్వరరావు, పద్మకుమారి దంపతులు, కొండపల్లి శ్రీనివాస్ కుటుంబ సభ్యులు, ఆలయ ప్రధాన అర్చకులు బంటుపల్లి వెంకటరావు భక్తులకు స్వహస్తాలతో వడ్డనలు చేసారు. కార్యక్రమం లో దేవస్థానం సిబ్బంది, స్వచ్ఛంద సేవకులు తదితరులు పాల్గొన్నారు.

ప్లాట్లు నిర్మించి ఇస్తానని చెప్పి రూ.21 లక్షలు కుచ్చు టోపీ

- పోలీసులకు ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యం
- విలేకరుల సమావేశంలో బాధితుల ఆరోపణ

విశాలాంధ్ర భోగాపురం: ప్లాట్లు నిర్మించి ఇస్తా నని నమ్మించి మా దగ్గర నుంచి లక్షల రూపాయలు నారు అప్పలరాజు అనే వ్యక్తి కాజేసారని బాధితులు ఆరోపించారు. గతంలో ఎల్ఐసి లో డెవలప్మెంట్ ఆఫీసర్ గా పనిచేసిన జామి వెంకట నాగరాజు, విజయనగరానికి చెందిన కృష్ణవేణి, రఘుమండ గ్రామానికి నానాజీ లు భోగాపురంలో విలేకరులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలానికి చెందిన నారు అప్పలరాజు అనే వ్యక్తి మా దగ్గర నుంచి కొత్తగా జమ్మునారాయణ పురం లో ఫ్లాట్ నిర్మించి ఇస్తానని చేప్పాడు. ఇది నమ్మి మేము ముగ్గురం కలిపి 21 లక్షల రూపాయలు చెల్లించామన్నారు. తీరా చూస్తే మాకు ఇస్తామన్న ప్లాట్లు మాకు తెలియకుండా వేరొకరికి అమ్మేసాడని ఆరోపించారు. ఈ విషయమై అప్పలరాజును అడగగా డబ్బులు ఇస్తానని నమ్మించి పది సంవత్సరాల నుంచి తిప్పుతున్నారని, గట్టిగా అడిగితే ఎవరికీ చెప్పుకుంటారో చెప్పుకోండి అని బెదిరిస్తున్నాడని చెప్పారు. అతను ఇచ్చిన ప్రామిసరీ నోట్లు, బ్యాంకు చెక్కులు ఉన్నా యన్నారు. విజయనగరం రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయిందని వాపోయారు. ఇలా తామే కాకుండా ఇంకా చాల మంది ఇతని చేతిలో మోసపోయారని ఆరోపించారు. ఈ విషయమై జిల్లా ఎస్. పి కు ఫిర్యాదు చేశామన్నారు. సంబంధిత అధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరారు. మరెవ్వరు ఇతని చేతిలో మోసపోకూడదని అందరూ జాగ్రత్త పడాలని సూచించారు.

ఉద్యోగుల పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలి

ఏపీజీఈఏ డిమాండ్

విశాలాంధ్ర-చీపురుపల్లి: ఉద్యోగుల పెండింగ్ బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని ఏపీ జి ఈ ఏ విజయనగరం జిల్లా శాఖ జాయింట్ సెక్రెటరీ గిడిజాల లక్ష్మణ్ నాయుడు డిమాండ్ చేశారు. సోమవారం చీపురుపల్లి మండల పరిషత్ కార్యాలయం వద్ద ఏపీజిఈ ఏ చీపురుపల్లి యూనిట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం తరపున ఉద్యోగులకు సంబంధించిన పలు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడానికిసంఘ సభ్యులు తీర్మానించారు. రాష్ట్ర శాఖ అధ్యక్షులు కె.ఆర్ సూర్యనారాయణ అధ్యక్షతన త్వరలో జరగనున్న ఏపీజిఈఏ చీపురుపల్లి యూనిట్సదస్సును విజయవంతం చేయుట కొరకు సభ్యులకు దశ దిశ నిర్దేశించారు. అదేవిధంగా సంఘ నిర్మాణం ప్రతిష్టత కొరకు వివిధ శాఖల ఉద్యోగుల వృత్తిపరమైన సమస్యలను సంఘం దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా కోరారు. ఆ శాఖ చీపురుపల్లి యూనిట్ ఉపాధ్యక్షులు జే,అచ్యుతరావు,కోశాధికారినాసిక రామ్మోహన్రావు ఆధ్వర్యంలోసమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘ సభ్యులు సిహెచ్ ప్రసాదరావు, జీవీ రమణ, వి శ్రీనివాసరావు, ఎస్ ఈశ్వరరావు , పి వెంకటరమణ, సిహెచ్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

శాసనమండలి ఉప ఎన్నికలకు మూడు నామినేషన్లు

విశాలాంధ్ర-విజయనగరం: స్థానిక సంస్థల శాసన మండలి ఉప ఎన్నికలకు నామినేషన్ పత్రాల స్క్రూటినీ రిటర్నింగ్ అధికారి సేతు మాధవన్ ఎం.ఎల్.సి ఎన్నికల పరిశీలకులు ఎమ్.ఎం.నాయక్ ఆధ్వర్యంలో మంగళ వారం ఆయన ఛాంబర్ లో పరిశీలన చేశారు. స్క్రూటినీ అనంతరం ముగ్గురు అభ్యర్థుల నామినేషన్ పత్రాలను ఎటువంటి అభ్యంతరాలు లేనందున వాలిడ్ గా జేసీ ప్రకటించారు. అభ్యర్థుల వివరాలను నోటీస్ బోర్డ్ లోపెడతామని తెలిపారు. అలాగే అభ్యర్థులకు విత్డ్రాయల్ కోసం ఫారం 5 అందజేస్తామని 14 వతేదీ మధ్యాహ్నం 3 గంటల లోపల విత్డ్రాయల్ సమర్పించవలసి ఉంటుం దని, విత్డ్రాయల్ తర్వాత పోటీలో ఉండే తుది అభ్యర్థుల జాబితాను ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. శాసనమండలి స్థానిక సంస్థల నియోజకవర్గ ఉప ఎన్నిక కోసం సోమవారం మధ్యాహ్నం మూడు గంటలతో నామినేషన్ల గడువు ముగి సింది. ఉప ఎన్నిక నామినేషన్ల గడువు ముగిసే సమయానికి స్థానిక సంస్థల నియోజక వర్గానికి మొత్తం ముగ్గురు అభ్యర్థులు 5 నామినేషన్లు దాఖలు చేసినట్లు జాయింట్ కలెక్టర్, రిటర్నింగ్ అధికారి ఎస్ సేతు మాధవన్ వెల్లడించారు. ఎస్ కోట మండలం బొడ్డవర కు చెందిన ఇందుకూరి సుబ్బలక్ష్మి ఇండిపెండెంట్ అభ్యర్థిగా రెండు సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. ఎస్ కోట మండలం వసి గ్రామానికి చెందిన కారుకొండ వెంకటరావు ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఒక సెట్ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ అభ్యర్థిగా శంబంగి వెంకట చినప్పల నాయుడు 2 సెట్ల నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. స్క్రూటినీ కార్యక్రమంలో డి.ఆర్.ఓ శ్రీనివాస మూర్తి, ఎన్నికల విభాగపు సిబ్బంది, అభ్యర్థులు, వారి తరపు ప్రతినిధులు పాల్గొన్నారు.

చీరకు నిప్పంటుకొని వృద్ధురాలు మృతి

విశాలాంధ్ర-దత్తిరాజేరు: మండలంలో గల పెదమానాపురం గ్రామానికి చెందిన సారికి సింహాచలం(65) సోమవారం తెల్లవారుజామున ప్రమాదవశాత్తు చీరకు నిప్పు అంటుకుని మృతి చెందింది. పెద మానాపురం పోలీసులు అందించిన వివరాల ప్రకారం మృతురాలు చుట్ట కాల్చే అలవాటు ఉండడంతో కట్టుకున్న బట్టలకు నిప్పంటుకుని నిద్రిస్తున్న సమయంలో గాయాల పాలయ్యింది. చికిత్స నిమిత్తం 108 వాహనములో విజయనగరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. పెదమానాపురం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

యశస్వి కి శుభాకాంక్షలు తెలిపిన కృష్ణవేణి నాయుడు

విశాలాంధ్ర-మెరకముడిదాం: ప్రముఖ హైకోర్టు న్యాయవాది, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వి ని మెరకముడిదాం మండల జనసేన పార్టీ అధ్యక్షురాలు రౌతు కృష్ణవేణి నాయుడు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ తూర్పు కాపు వెల్ఫేర్ అండ్ కార్పొరేషన్ చైర్మన్‌గా యశస్వి నూతనంగా నియమితులు అయిన సందర్భంగా ఆమె స్వగృహంలో మంగళవారం నాడు కలిసి పుష్ప గుచ్ఛం అందించి కృష్ణ వేణి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్ లో మరిన్ని పదవులలో కొనసాగాలని ఆమె ఆకాంక్షించారు.

ధాన్యం కొనుగోలుకు సన్నద్ధం కండి

తహసిల్దార్ అజూరఫీర్ జాన్



విశాలాంధ్ర-మెరకముడిదాం: మండలంలో రైతులకు ఇబ్బందులు కలగ కుండా కొనుగోలు కేంద్రాల్లో పనిచేసే సాంకేతిక సహాయకులు, డేటా ఆపరేటర్లు ఇతర సిబ్బందికి మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో ఏపీ.ఎస్.సి ఎస్.సి. ఎల్. (సివిల్ సప్లై కార్పొరేషన్ వారిద్వారా) శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ అజరఫీ జాన్ మాట్లాడుతూ ఈనెల రెండో, మూడు వారంలో కోతల మొదలయ్యే అవకాశం ఉందని. ఈ శిక్షణ కార్యక్రమంలో రైతుల నుంచి ధాన్యం ఎలా సేకరించాలో రైతులకు ఏ విధంగా సహాయ పడాలో పూర్తిస్థాయి అవగాహన వారికి కల్పించారు. ఈ మేరకు రైతు సేవా కేంద్రాల ద్వారా కనీసం మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని చెప్పారు. వ్యవసాయ శాఖ అధికారిని శ్రావణ్ తేజ మాట్లాడుతూ సుమారుగా 20 లక్షల టన్నులు మన మండలం నుంచి సేకరించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ-పంట, నమోదు ఈ కేవైసీ పూర్తి చేసుకోవాలని డి టి భాస్కరరావు విస్పష్టం చేశారు. సంచులు ఉచితంగానే అందజేస్తామన్నారు. సొంతంగా సమకూర్చుకుంటే అనగా సంచులు నింపడం, తూకం వేయడం, వాహనం లోనికి లోడు చేయడం రవాణా తదితర ఖర్చులు సైతం నేరుగా బ్యాంకు ఖాతాలో కి జమ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అజు రఫీ జాన్, డిటి భాస్కరరావు, సిహెచ్‌డిటి వ్యవసాయ శాఖ అధికారులు శ్రావణ్ తేజ టిసిఎస్ ఆనందబాబు. అమోసు బాబు, అస్మిత వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

జాకేరు ఎంపీయుపి పాఠశాలను ఎంఈఓ సందర్శన



విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని జాకేరు మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలను మండల విద్యాశాఖాధికారి -2 పి.బాల భాస్కరరావు మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. ముందుగా పాటశాల ప్రార్థనా నిర్వహణ,పాటశాల పరిసరాలు తరగతి గదులు, టాయిలెట్స్, వంటగది,కిచెన్ గార్డెన్ మొదలగునవి పరిశీలించారు.అంతరం విద్యార్థులతో తెలుగు,ఇంగ్లీష్ చదివించడం, రాయించడం, అంకెలు సంఖ్యలు, టేబుల్స్ ,చతుర్విధ ప్రక్రియలు చేయించడం, వర్క్ బుక్స్,ప్రోగ్రెస్ కార్డ్స్ , మార్ప్ పరిశీలించడం జరిగింది.అంతరం ప్రధానమంత్రి పోషణ్ శ్రీమతి డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం, అన్ని రికార్డ్స్,రిజిస్టర్ ,టీచర్ డైరీ, లెస్సన్ ప్లాన్స్ మొదలగునవి పరిశీలించి ఉపాధ్యాయులతో రివ్యూ ఏర్పాటు చేసి ఇన్స్పెక్షన్ పై సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాటశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. అప్పలసత్యం, ఉపాధ్యాయులు ఆర్.రామసత్యం, బి.అప్పారావు, సి.ఆర్.పి.లు డి.కోటేశ్వరరావు, కె.రామ ప్రసాద్ పాల్గొన్నారు.

ముమ్మరంగా ఇంటింటి ఫీవర్ సర్వే



విశాలాంధ్ర-విజయనగరం అర్బన్ : విజయనగర వ్యాప్తంగా ఫీవర్ సర్వే మరియు స్టాప్ డయరియా కార్యక్రమాలు ముమ్మ రంగా సాగుతున్నాయి. విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి.నల్లనయ్య ఆదేశాల మేరకు సచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్లి ఫీవర్ సర్వే చేపడు తున్నారు. జ్వర పీడితుల వివరాలను నమోదు చేసుకొని అవస రమైన ఆరోగ్య జాగ్రత్తలను తెలియజేస్తూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రా లకు వెళ్లే విధంగా చైతన్య పరుస్తున్నారు. అలాగే డయేరియా ప్రభల కుండా తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలను గురించి తెలియ జేస్తున్నారు. తరచూ చేతులను కడుక్కోవడం, వేడి పదార్థాలు మాత్రమే తీసుకోవడం మంచిదని సూచిస్తున్నారు. ప్రధాన జంక్షన్లలో జన సమీకరణ చేపట్టి డయేరియా పట్ల మరింత అవగాహన కల్పిస్తున్నారు.

బీజేపి హయంలోనే దేశాభివృద్ధి : మాజీ ఎంపీ జీవీఎల్

విశాలాంధ్ర-శృంగవరపుకోట టౌన్: బిజేపి ప్రభుత్వం హయాంలోనే దేశాభివృద్ధి జరుగుతుం దని మాజీ రాజ్య సభ సభ్యులు జీవీఎల్ నరసింహరావు తెలిపారు.ఎస్.కోట నియోజకవర్గ బిజేపి పార్టీ ఆధ్వర్యంలో ఎస్.కోటలోని ఆర్కే గ్రాండ్ ఫంక్షన్ హల్లో మంగళవారం ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీ జీవీఎల్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోనే దేశాభివృద్ధి సాధ్యమని అభివృద్ధికి కావలసిన అన్నిరంగాల్లో అనేక కొత్త సంస్కరణలు ఆయన తీసుకువచ్చారని తెలిపారు. ఇక పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం వేగవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ఆత్మీయ సమావేశం కార్యక్రమం ఎస్.కోట బిజేపీ నాయకులు,మాజీ మండల కోపరేటీవ్ బ్యాంకు అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ కొట్యాడ లోకాబి రామకోటి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి సుహాసిని ఆనంద్, విశాఖ పార్లమెంట్ అధ్యక్షుడు మేడపాటి రవీంద్ర, జిల్లా పార్టీ కొ కన్వీనర్ సీహెచ్ అప్పారావు,జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు సీహెచ్ ఆర్కే ప్రసాద్,విశాఖ పార్లమెంట్ ఇంచార్జ్ పుట్టా గంగయ్య, నియోజకవర్గ బిజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

పారిశుధ్య నిర్వహణపై సర్వే

విశాలాంధ్ర-గుర్ల: గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ పక్కాగా ఉండాలని జడ్పీ సీఈఓ సత్యనారాయణ పంచాయతీ సిబ్బంది, అధికారులకు సూచిం చారు. మండలంలోని ఎస్.ఎస్ ఆర్ పేట, వల్లాపురం పంచాయతీలో మంగళవారం ఆయన పర్యటించి. పారిశుధ్య నిర్వహణపై మంగళవారం చేపట్టిన సర్వేతో పాటు పరిశుద్ధ పనులను పరిశీలించారు. వ్యక్తిగత మరుగుదొడ్లను వినియోగించుకోవాలి అని ప్రజలకు అవగాహన కల్పించాలని, బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దే బాధ్యత అధికారులపై ఉందన్నారు. మురుగునీటి కాలువలు నిర్వహణ పక్కాగా ఉండాలని, తాగునీటి వనరులు చుట్టూ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట ఎంపీడీవో శేషుబాబు, ఈఓపిఆర్డి అన్నపూర్ణ దేవి, తదితరులు ఉన్నారు.

ఏఐఎస్ఎఫ్ 49వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

గోడ పత్రికలు విడుదల చేసిన ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా నాయకులు ఒమ్మి

విశాలాంధ్ర-బొబ్బిలి: కేంద్రంలో మతోన్మాద బీజేపీ ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విద్యారంగంలో మతోన్మాదం విలయ తాండవం చేస్తుందని విద్యారంగం లో పేద మధ్య తరగతి విద్యార్థులకు విద్యా అన్నని రాక్ష పండుగ తయారయిందని నూతన విద్యా విధానంతో పేద మధ్యతరగతి విద్యార్థులకు విద్య దూరమైందని అఖిలభారత విద్యార్థి సమైక్య మాజీ నాయకులు ఒమ్మి రమణ ఆరోపించారు. 49 వ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని పిలుపునిస్తూ గోడ పత్రికలను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు ఒమ్మి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న. విద్యా వ్యతిరేక విధానాల పైన ఎదుర్కొంటున్న విద్యాసంస్థల పైన ఈ మహాసభల్లో చర్చించి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్. ఆధ్వర్యంలో ఐక్య పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు .49వ రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నామన్నారు..ప్రధానంగా రాష్ట్రంలో ఉన్న కేంద్ర విశ్వవిద్యాలయాల పట్ల చిన్నచూపు చూడడం సరైనది కాదు రాష్ట్రం విభజన నేపథ్యంలో రాష్ట్రానికి మూడు విశ్వవిద్యాలయాలు కేంద్ర సంస్థల స్వయం ప్రతిపత్తి గల సంస్థలు 20 రావడం జరిగిందని అలాగే విద్యలనగరంగా పేరుగాంచిన విజయనగరంలో స్వతంత్ర సంగ్రామం లో ఉజ్వల చరిత్ర కలిగిన ఏఐఎస్ఎఫ్ 49వ రాష్ట్ర మహాసభలు నవంబర్ 27 నుంచి 30 వరకు జరుపుకోవడం విశేషం అన్నారు.ప్రజాస్వామిక దేశంలో అందరికీ విద్యా ,వైద్యం,ఉపాధి అవకాశాలు కల్పించాలని ఏఐఎస్ఎఫ్ పోరాటం చేస్తుందని విజయనగరం జిల్లాలో మహాకవి గురజాడ, శ్రీశ్రీ,, నారాయణ బాబు, చాసో, వంటి సాహిత్య వేత్తలు కు నిలయ మైనటువంటి విజయనగరంలో మహాసభలు నిర్వహించడం ద్వారా వారి స్ఫూర్తితో ముందుకు పోవాలని సూచించారు. నవంబర్ 27న జరిగే బహిరంగ సభ విద్యార్థులు ప్రదర్శన భారీ ఎత్తున జరుగుతుందని ఈ బహిరంగ సభకు ఏఐఎస్ఎఫ్ ఆల్ ఇండియా నాయకత్వం పాల్గొంటుందని విద్యార్థులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. విద్యాశాఖ మంత్రి కళాశాల ఎకౌంట్లో ఫీజు రియంబర్స్మెంట్ డబ్బులు జమ చేయడం స్వాగతిస్తున్నాం అని తెలిపారు. అలాగే ఇంటర్ పేద విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం కొనసాగించాలని హాస్టల్స్ సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎన్.నాగభూషణం మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో విద్యా వ్యతిరేక విధానాల పైన పోరాటం చేస్తున్న ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని దేశ చరిత్రలోనే అశేష త్యాగాలతో పోరాటంలో పాల్గొన్న విద్యార్థి సంఘం అని నూతన జాతీయ విద్యా విధానం రద్దు చేయాలని, ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో సమస్యలు పరిష్కారం చేయాలని అనేక పోరాటాల్లో ఏఐఎస్ఎఫ్ ముందు ఉంది అని ఈ తరుణంలో విజయనగరంలో జరుగుతున్న 49వ రాష్ట్ర మహాసభలు అనేక తీర్మానాలకు, నూతన నాయకత్వానికి ఉత్తేజం నింపే వేదిక కాబోతుందని మహాసభ జయప్రదంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజశేఖర్, రవికుమార్, ఉపాధ్యక్షులు బి.దుర్గా ప్రసాద్, హరికృష్ణ, వికాస్, మండల డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఫ్రీ నగరంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలి

కమిషనర్ నల్లనయ్య

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్ : పోస్టర్ ఫ్రీ నగరంగా తీర్చి దిద్దేందుకు చేస్తున్న తమ ప్రయత్నంలో ప్రజలు కూడా సహకారం అందించాలని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి.నల్లనయ్య తెలిపారు. నగరంలో విచ్చలవిడిగా పోస్టర్లు, గోడ రాతలు చేపడుతున్నారని ఎన్నిసార్లు హెచ్చరించినా బేఖాతరు చేస్తున్నారని తెలిపారు. ప్రతిరోజు అనుమతులు లేని ఫ్లెక్సీలను, పోస్టర్లను తమ సిబ్బంది తొలగించి వేస్తున్నారని తెలిపారు. అయినా గాని కొంతమంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ గోడ రాతలు పోస్టర్లను అతికించడాన్ని సహించబోమని స్పష్టం చేశారు. ఇకనుండి పోస్టర్లు అతికించిన వారి సంస్థలు లేదా వ్యక్తులతోనే మరలా వాటిని తొలగించి వేస్తామన్నారు. అలాగే అపరాధ రసములు కూడా వసూలు చేస్తామని స్పష్టం చేశారు.

అంతరించిపోతున్న జంగమ దేవరులు

విశాలాంధ్ర-బొబ్బిలి: శంభో శంకర మహాదేవ శంభో శంకర... కార్తీక మాసంలో కనిపించే జంగమ దేవరులు నానాటికి కనుమరుగవుతున్న సంచార జాతులు ప్రజల ఆధారం లేక అంతరించిపోతున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంచార జాతులకు విద్యా ఉపాధి అవకాశాలు కల్పించి సంచార జాతులు కాపాడాలని పలువురు కోరుతున్నారు.

57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలకు హాజరు కావాలి

విశాలాంధ్ర-తెర్లాం: మండల కేంద్రం లో గ్రంథాలయం సిబ్బంది కృష్ణమూర్తి తెర్లాం తహసీల్దార్ హేమంత్‌కుమార్, ఎమ్‌డిఓ ఆర్.రాంబాబు ను మంగళ వారం కలసి 57వ జాతీయ గ్రంథాల య వారోత్సవాలు పాంఫ్లేట్‌ను అందించి వారోత్సవాలకు హాజరు కావాలని కోరారు. 14 నవంబర్ 2024 నుండి 20 నవంబర్ 2024 వరకు జరుగుతాయని, 14వ తేదీ గురువారం గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభం వేడుకలు బాలల దినోత్సవం, 15 వ తేదీ శుక్రవారం పుస్తకం ప్రదర్శన ఏర్పాటు మాదక ద్రవ్యాల పై అవగాహన -పుస్తకం పఠనం ప్రాముఖ్యాత, 16వ తేదీ శనివారం గ్రంథాలయ ఉద్యమములో పాల్గొన్న ప్రముఖులు డా. ఎస్. ఆర్.రంగనాధన్, శ్రీ పోతూరి నాగభూషన్, ఐఎన్‌జీ. వెంకటరమణయ్య మొదలైన వారిని స్మరించుకునుట, 17వ తేదీ ఆదివారం కవి సమ్మేళనాలు, సెమినారులు, రచయితల సందేసాలు, 18వ తేదీ సోమవారం పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు చిత్రలేఖనం వ్యాసం రచన, వకృత్వం, క్విజ్ క్రీడల పోటీలు, 19వ తేదీ మంగళవారం మహిళలకు వివిధ కార్యక్రమంలలో పోటీలు నిర్వహించుట, రంగవల్లి, అల్లికలు, 20వ తేదీ బుధవారం డిజిటల్ గ్రంథాలయం పై విద్యార్థులకు అవగాహన, సామూహిక స్వీయ పఠనం (వి లవ్ రీడింగ్) వారోత్సవముల ముగింపు వేడుకలు జరగబడతాయని తెలిపినట్లు విలేకర్లతో గ్రంథాలయ సిబ్బంది కృష్ణమూర్తి తెలిపారు.

49వ డివిజన్ లో పర్యటించిన కమిషనర్

నీటి సరఫరాపై ఆరా

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్: విజయనగరంలోని 49 వ డివిజన్ గాజులరేగ ప్రాంతంలో చేపట్టిన డివిజన్ పర్యటనలో కమిషనర్ పల్లి. నల్లనయ్య పాల్గొన్నారు. డివిజన్ వ్యాప్తంగా పర్యటించి క్షేత్రస్థాయిలో సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. గాజులరేగ ఆర్చి నుండి ప్రారంభమైన పర్యటనలో ప్రధానంగా కాలువలకు ఆనుకొని పైపులైన్లు ఉండడానికి గమనించి తక్షణం వాటిని మార్పుచేయాలని ఇంజనీరింగ్ సిబ్బందికి ఆదేశించారు. సకాలంలో నీటి సరఫరా జరుగుతోందా లేదా అని ఆ ప్రాంతంలో ఉన్న మహిళలను అడిగి తెలుసుకున్నారు. అయితే రోజు విడిచి రోజు నీటి సరఫరా జరుగుతోందని మహిళలు బదులిచ్చారు. ఆ ప్రాంతంలో ఉన్న రెండు వాటర్ ట్యాంకులను పరిశీలించాలని అవసరమైతే మరమ్మత్తులను తక్షణమే చేపట్టాలని సిబ్బందికి సూచించారు. ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలకు గురికాకుండా చూడాలన్నారు. అవసరమైతే బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. వీధి కుక్కల సంచారం ఎక్కువగా ఉండడాన్ని గమనించి వాటికి ఏంటి రేబిస్ వ్యాక్సిన్లు వేయించడంతోపాటు సంతాన నిరోధక శస్త్ర చికిత్సలు చేయించాలని ప్రజారోగ్య సిబ్బందికి ఆదేశించారు. గాజులరేగ విశిష్టత తెలిసే విధంగా నామ పలకాన్ని ఏర్పాటు చేయాలన్నారు. అక్కడక్కడ ఉన్న పోస్టర్లను వెంటనే తొలగించాలని చెప్పారు. కాలువలలో పూడిక పేరుకుపోవడానికి చూసి అసహనం వ్యక్తం చేశారు. ఆర్చి నుండి ప్రధాన వీధి గుండా వెళ్లే పెద్ద కాలువపై ఉన్న పలకల మీద ఆక్రమణలను తొలగించాలన్నారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది టీంలుగా ఏర్పడి తరచూ క్షేత్రస్థాయిలో పర్యటించినట్లయితే స్థానిక సమస్యలు తెలుస్తాయని చెప్పారు. తదుపరి అవి పరిష్కారం అయ్యేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. ఎక్కడా నీరు కలుషితం కాకుండా జాగ్రత్త వహిస్తున్నామన్నారు. ప్రజలు కూడా కాచి చల్లార్చిన నీటిని మాత్రమే వినియోగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిఆర్ఓ సింహాచలం, సిటీ మిషన్ మేనేజర్ సన్యాసిరావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, డీఈలు, పారిశుధ్య పర్యవేక్షకులు, సచివాలయం కార్యదర్శులు పాల్గొన్నారు.

అపరాల పంటలో కలుపు నివారణకు రైతులు శ్రద్ధ కనబరచాలి

విశాలాంధ్ర-బాడంగి: అపరాల సాగులో కలుపు నివారణపై రైతులు ప్రత్యేక శ్రద్ధ కనపరచాలని వ్యవసాయ అధికారి కే శిరీష మండలం కొడూరు ,అచ్చియ్య పేట గ్రామాల్లో పొలంపిలుస్తోంది కార్యక్రమం మంగళవారం ఆమె ఆధ్వర్యంలో నిర్వహించారు. అపరాలు యాజ మాన్యం గురించి తెలియజేస్తూ అపరాలు పంటలో కలుపు నివారణకు 20 రోజులు సమయంలో ఇమాజిత్ ఫైర్-250 మిల్లీ లీటర్ ఎ రానికి చొప్పున పిచికారీ చేసుకోవడం వల్ల అపరాలలో కలుపుని సమర్థ వంతంగా నివారించు కోవొచ్చని తెలిపారు. 25రోజులు సమ యంలో చేను పెరగడానికి 5% యూరియా ద్రావణం లేదా 19-19-19 పొడి 5 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలని దీంతో పాటు వేప నూనె కలిపి వాడినట్లయితే మొదటి దశ చీడపురుగులు అదుపులో ఉంటాయని తెలిపారు. కార్యక్రమం లో వీఎస్ఎ దాసరి పావ, వీహెచ్ఎ కిషోర్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL
 # 31-31-21, Sri Narayana Bhavanam, Saibaba Street, Dabagardens, VISAKHAPATNAM-20

O.A. 691/2024
Summons U/S Sub 4 of Section 19 of the Act Read with Sub-Rule 2A of Rule 5 of DRT (Procedures) Rules,1993

CANARA BANK, Ring Road Branch, Vizianagaram
Rep. by its Senior Manager ...Applicant
Vs.
M/s. Jyothi Cashew Traders & others ...Defendants
To,
D-1: **Jyothi Cashew Traders**, Prop. of Jyothi Biyala, # 04-18, Surya Nagar, Maricharla, Sunkaripeta,Vizianagaram-535002.
D-2: **Jyothi Biyala**, W/o. B.V. Ramana, D.No.04-18, Surya Nagar, Maricharla, Sunkaripeta, Vizianagaram-535002.
D-3: **B.V. Ramana**, D.No.04-18, Surya Nagar, Maricharla, Sunkaripeta, Vizianagaram-535002.

SUMMONS TO THE DEFENDANTS FOR SHOWING CAUSE AS TO WHY THE RELIEFS PRAYED FOR SHOULD NOT BE GRANTED BY WAY OF PAPER PUBLICATION

1. Whereas the applicant has instituted an application under Section 19 of the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 against you for the recovery of sum of Rs.33,05,523-53ps mentioned therein together with current and future interest and other reliefs. You are hereby summoned to appear and file written statement before this Tribunal at **10:30 A.M.**, or at such time immediately thereafter according to the convenience of Tribunal on **18-11-2024** to answer the claim.
2. If you intend to file any documents, you may file the same with a list along with the written statement.
3. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader/Advocate duly instructed.
4. Take notice that in default of your appearance on the day mentioned herein before, the proceedings will be heard and determined in your absence.

Given under my hand and the seal of this Tribunal on this the 17th day of October, 2024.
Signature of the officer
Authorized to issue Summons

16న జన వాణి కార్యక్రమం

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఈనెల 16వ తేదీన కూటమి ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వబిన సత్యనారాయణ జనసేన మండల శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని ఆర్కె గ్రాండ్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించబోయే జనవాణిలో పాల్గొంటారని మండల పరిధిలో అభివృద్ధి, సంక్షేమానికి సంభందించి అర్జీలు స్వీకరించడంతోపాటు పెన్షన్లు, ఇంటి స్థలం, మరియు స్థానిక సమస్యలపై దరఖాస్తు స్వీకరించి ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి, మరియు నియోజకవర్గ ఇన్చార్జి వబ్బిన సత్యనారాయణ ఆధ్వర్యంలో సంభందిత అధికారులకు పంపించడం జరుగుతుందని ప్రభుత్వ పధకాలకు సంబంధించి దరఖాస్తు తో పాటు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కరెంట్ బిల్లు, పాన్ ఫోటో, చిరునామా తో ఫోన్ నెంబర్ వివారాలు జెరాక్స్ కాపీలు మూడు సెట్లు తీసుకుని రావలెనని మండల జనసేన పార్టీ నాయకులు తాండ్రంగి చంటి, మోపాడ చిన్ని, పెనుమత్స సురేష్ రాజు లు మంగళవారం తెలిపారు.

ఘనంగా శ్రీ దేవీ దండుమారమ్మ 13వ వార్షికోత్సవం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: విజయనగరం పోలీసు బ్యారెక్స్ లో కొలువైవున్న శ్రీ దేవీ దండుమారమ్మ 13వ వార్షికోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ మరియు బెటాలియన్ కమాండెంట్ శ్రీమతి మాలిక గార్గ్, ఐపిఎస్ దంపతులు ఆలయాన్ని సందర్శించి, ఆలయంలో శ్రీ దేవీ దండు మారమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోలీసు అధికారులు మరియు ఆలయ కమిటీ సభ్యులు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, కమాండెంట్ మాలిక గార్గ్ దంపతులకు ఆలయ సంప్రదాయం ప్రకారం వేద పండితులు, అధికారులు, ఆలయ కమిటీ మరియు సిబ్బంది ఉత్సవ కమిటీ సభ్యులు కలశంతోను, మేళ తాళాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఎస్పీ దంపతులు శ్రీదేవీ దండు మారమ్మ ఆలయంలో నిర్వహిస్తున్న 13వ వార్షికోత్సవం వేడుకల్లో పాల్గొని, శ్రీ అమ్మవారికి పంచామృత అభిషేకం, చండీపారాయనం మండపారాధన, సహస్ర కుంకుమార్చన, చండీ హెూమం, మహా పూర్ణాహుతిలో కార్యక్రమాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించగా, వేద పండితులు ఎస్పీ దంపతులు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బందికి తీర్థ, ప్రసాదాలు అందజేసారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఎఆర్ అదనపు ఎస్పీ జి.నాగేశ్వరరావు దంపతులు, ఎస్పీ సిఐలు ఎవి లీలారావు, ఆర్.వి.ఆర్.కె.చౌదరి, టాస్కోర్స్ సిఐ బి.వెంకటరావు, విజయనగరం 1వ పట్టణ ఇన్చార్జ్ సిఐ ఎల్.అప్పల నాయుడు, ఆర్ఐలు ఎన్.గోపాల నాయుడు, ఆర్.రమేష్ కుమార్, శ్రీనివాసరావు, ఆర్ఎస్ఐలు రామకృష్ణ, వరప్రసాద్, ముబార్ ఆలీ, కమిటీ సభ్యులు పి.తాతరాజు, రవీశ్వరుడు, అప్పన్న, శివశంకర్ మరియు ఇతర సభ్యులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మహాత్మా గాంధీ చిత్రపటం బహూకరణ

విశాలాంధ్ర- మెరక ముడిదాం: మండలంలో చిన బంటుపల్లి ఎంపి యుపి స్కూల్‌కి స్థానిక నాయకులు, ఎక్స్ డిజిఎం ఎన్‌టిపిసి కోట్ల కృష్ణమూర్తి నాయుడు మహాత్మాగాంధీ చిత్రపటాన్ని బహూకరించారు. గతంలో ఇదే పాఠశాల విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు అదేవిధంగా పాఠశాల ఆవరణ సుందరీకరణలో భాగంగా మొక్కలు పంపిణీ చేయడం జరిగింది.దీంతో ప్రధాన ఉపాధ్యాయులు ఆల్తి రాంబాబు ఆయన్ను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గాసాడ అప్పలనాయుడు, రెడ్డి నారాయణరావు, వి మోహన్‌రావు, కే త్రివేణి పాల్గొన్నారు.

పారిశుధ్య పనులపై పంచాయతీ కార్యదర్శులు దృష్టి సారించాలి

ఎంపీడీఓ సూర్యనారాయణ

విశాలాంధ్ర-వేపాడ: గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు పారిశుద్ధ్య పనులపై దృష్టి సారించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సి.హెచ్. సూర్యనారాయణ తెలిపారు.ఈ మేరకు మంగళవారం ఆయన మండలంలోని జాకేరు పంచాయతీలో జరుగుతున్న పారిశుధ్యం సర్వే ను, హౌస్ హోల్డ్ జియో లొకేషన్ సర్వేను, ఎస్‌పిసిఐ అఫ్డేషన్ పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడు తూ గ్రామంలో మరుగుదొడ్లు ఎన్నిఉన్నాయి, ఎన్ని మరుగుదొడ్లు వాడుతున్నారు,ఇంకా మరుగు దొడ్లు నిర్మించుకొని వారు ఎంతమంది ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో బహిరంగ మలవిసర్జన జరుగుతుందా లేదా అనే విషయాలు సిబ్బంది తెలుసుకొని సర్వే సక్రమంగా చేయాలని సిబ్బందికి తగు సూచనలు సలహాలు ఇచ్చారు.అలాగే మరుగుదొడ్లును ప్రతి ఇంటికి నిర్మించుకొని ఉపయోగించు కోవాలని కోరారు. అలాగే గ్రామంలో బహిరంగ మలవిసర్జన చేయకూడదని దీనివల్ల వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని ప్రజలకు తెలియజేశారు.అనంతరం అంగన్వాడి కేంద్రంను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బుద్ధ చిన్నమ్మలు అప్పలనాయుడు, పంచాయతీ కార్యదర్శి ప్రభుదాస్ , సచివాలయం సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలి

విశాలాంధ్ర-బాడంగి: గ్రామాల అభివృద్ధిపై అధికారులంతా ప్రత్యేక శ్రద్ధ కన బరచాలని ఎండిఓ రామకృష్ణ కోరారు. గ్రామాల అభివృద్ధి ప్రణాళిక పై శిక్షణా కార్యక్రమం, మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో క్షేత్ర స్థాయిలో పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్స్, వీఆర్వో మరియు మండల అధికారులు కు శిక్షణ నిర్వహించటం జరిగింది.ఇందులో పంచాయతీ అభివృద్ధికి అవసరమైన ప్రణాళిక ఎలా తయారు చేయాలి. ఇందులో ఇమిడి ఉన్న అంశాలను వివరించటం. జరిగింది. విపిఆర్‌పి ప్రణాళిక వివో ల పాత్ర తెలియ జేయటం ఆర్థిక వనరులు సమీకరణా స్వంత ఆదాయ వనరుల అభివృద్ధి వంటి అంశాలను వివరించారు. ఇందులో కుల శాఖల అధికారులు పాల్గొన్నారు.

పాస్టర్స్ ఫెలోషిప్ ఎన్నిక

విశాలాంధ్ర-గరివిడి: చీపురుపల్లి నియోజకవర్గం లో ఉన్నా 4 మండలాల పాస్టర్స్ ఫెలోషిప్ ఎన్నిక సోమవారం చీపురుపల్లి బైబిల్ మిషన్ చర్చి నందు జరిగింది.ఈ ఎన్నిక ద్వారా నూతన కార్యవర్గమును ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కె.ఐజియ, ప్రెసిడెంట్ గా జి. జోసెఫ్, వైస్ ప్రెసిడెంట్ గా స్టీవెన్, సెక్రెటరీగా యేసు రత్నం, జాయింట్ సెక్రెటరీ, చిరంజీవి, ట్రెజరర్ గా స్టీవెన్, జాయింట్ ట్రెజరర్ సువార్తరాజు, కార్యవర్గ సభ్యులు, నాయుడు, రాము, మత్తయి, రాము, సామ్యూల్, ఉదయ్‌కుమార్ , వీళ్ళందర్నీ పాస్టర్స్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వైస్ ప్రెసిడెంట్‌గా గరివిడి మండల వెదుళ్ళవలస పాస్టర్ మజ్జి స్టీవెన్ విజయనగరం జిల్లా క్రిస్టియన్ మైనారిటీ సెల్ సెక్రటరీ గాను కొనసాగుతున్నారు.

ఆయుష్షు ను పెంచే "ఆయుష్" శాఖా వైద్యం

- దీర్ఘకాలిక రోగాల నయం ఆయుష్ తో సునాయాసం
- డయాబెటీస్ నూ నియంత్రించవచ్చు
- ఆయుష్ శాఖ ద్వారా ఐదురకాల వైద్య పద్ధతులు
- ఆయుష్ అవగాహనా సదస్సులో డా. వెంకటమధు వెల్లడి

విశాలాంధ్ర-గరివిడి: డయాబెటీస్ ను ఆయుష్ సేవల ద్వారా నయం చేయవచ్చుని ఆయుష్ హోమియోపతిక్ వైద్యాధికారి డాక్టర్ డి. వెంకటమధు అన్నారు. మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంఎల్‌పిహెచ్, ఆశా కార్యకర్తలతో ఆయన మధుమేహం వ్యాధిని నియంత్రించే విధానంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డయాబెటీస్ వ్యాధిని ఆయుష్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో అందిస్తోన్న వైద్య సేవల ద్వారా ఎలా అదుపులో ఉంచుకోవచ్చో తెలిపారు. ఆయుష్ (ఏవైయూఎస్‌హెచ్) అంటే ఆయుర్వేదం, యోగా & ప్రకృతి వైద్యం, యునాని, సిద్ధ, హోమియోపతి అని నిర్వచించారు. ప్రభుత్వం ఈ ఆయుష్ శాఖా ఆధ్వర్యంలో అందిస్తున్న ఐదు రకాల వైద్య విధానాల ద్వారా ఎటువంటి ఆలోపతిక్ మందులు వాడకుండా మధుమేహ వ్యాధిని సునాయాసంగా అదుపులో పెట్టుకోవచ్చన్నారు. జీవన శైలీలో మార్పులతో పాటు ఒత్తిడి గల దైనందిన జీవితంలో అబలాగోపాలం మధుమేహం వ్యాధి బారిన పడుతున్నారన్నారు. డయాబేటీస్ వ్యాధి బారిన పడిన వెంటనే ఇంగ్లీషు మందులు వాడటం వల్ల ఒక పక్క వ్యాధిని నియంత్రిస్తున్నప్పటికీ మరో పక్క నుండి ఇతర ఆరోగ్య దుష్ఫలితాలు సంభవిస్తుండటం పరిపాటి అన్నారు. కాబట్టి ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో అందిస్తున్న ఐదు రకాల వైద్య విధానాల ద్వారా చికిత్స చేసుకుంటే వ్యాధిని నియంత్రించడంతోపాటు ఎటువంటి ఇతర దుష్ఫలితాలు రావని కాబట్టి ప్రతీది ఒక్కరూ ఆయుష్ శాఖ అందిస్తున్న వైద్యసేవలనువినియోగించుకోవాలని తెలిపారు. ఎమ్ ఎల్ పి హెచ్ లు, ఆశా కార్యకర్తలు ప్రజలకు క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉంటారు కాబట్టి ఆయుష్ సేవలను ప్రజలకు చేరువేయడంలో సహకరించాలి కోరారు. ఈ కార్యక్రమంలో గుర్ల నేచురోపతి వైద్యాధికారిణి డాక్టర్ రజితారోయ్, గరివిడి పీ హెచ్ సీ పరిధిలోని ఎం ఎల్ పి హెచ్ లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రి పనితీరుపై జిల్లా జడ్జితో విచారణ జరపాలి

బిజెపి కన్వీనర్ శ్రీనివాసరావు

విశాలాంధ్ర-చీపురుపల్లి : చీపురుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సిబ్బంది పనితీరుపైన జిల్లా జడ్జితో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని చీపురుపల్లి నియోజకవర్గం బిజెపి కో కన్వీనర్ మన్నెపురి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. సోమవారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ చీపురుపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో 100 పడకలకు సరిపడగా వైద్యులు సిబ్బంది ఉన్నప్పటికీ వైద్య సేవలు అరా త్వరగా కొనసాగుతున్నాయని ఆరోపించారు. ఇక్కడ వైద్య సిబ్బంది, వైద్యులు సైతం, ఒక్క గంట వరకే ఓపి సేవలను చేస్తూ కొంతమంది వైద్యులు మిగిలిన సమయం అంతా స్థానికంగా గల ఓ ప్రైవేటు ఆసుపత్రిలో అదనపు సంపాదన కోసం సేవలు చేస్తున్నారన్నారు. ప్రైవేటు ఆసుపత్రి తో మీలాకతై ప్రభుత్వ ఆసుపత్రికి ప్రసవాల నిమిత్తం వస్తున్న గర్భిణీలను కూడా తరలిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ తరలించిన క్రమంలోనే సదరు బాధితుల నుంచి ప్రైవేటు ఆసుపత్రి ద్వారా ఎక్కువ మొత్తంలో డబ్బులను వసూలు చేసి దండుకుంటున్నారన్నారు. చీపురుపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో గతంలో 100 కి పైగా ప్రసవాలు జరిగినప్పటికీ ప్రస్తుతం ఆ సంఖ్య 30కి పడిపోవడం పరిశీలించదగ్గ అంశం అన్నారు. ఇటువంటి చర్యలకు పాల్పడుతున్న ప్రభుత్వ వైద్య సిబ్బంది పైనజిల్లా జడ్జితో విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. చర్యలు చేపట్టిన తరుణంలో చీపురుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి ముందు నిరసన కార్యక్రమాలు చేపట్టి ఆసుపత్రిని ముట్టడించడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

రీ సర్వేలో వచ్చిన తప్పులు పరిష్కరించుటకే రెవెన్యూ సదస్సులు : ఆర్ఎస్‌డిటి రవికిరణ్

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో మంగళవారం కే సీతారాంపురం, చంద్రపురం గ్రామాల్లో నిర్వహించిన రీ సర్వే రెవెన్యూ సదస్సులలో ఆర్ ఎస్ డి టి రవి కిరణ్, మండల సర్వేయర్ వి సాయికుమార్ మాట్లాడుతూ గత సర్వేలో వచ్చిన తప్పులను పరిష్కరించుటకేఈ రెవెన్యూ సదస్సులని తెలిపారు. కావున ఈ సదస్సులను రైతులంతా వినియోగించుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో విఆర్ఒ రవికుమార్, పంచాయతీ కార్యదర్శి వెన్నల.హరి, వి.ఆర్. ఒ.బృందం, శ్రీ నివాసరావు ,సుధాకర్, సర్వే బృందం, స్థానిక నాయకులు సర్పంచ్ ఎల్లమ్మ నాయుడు, భాస్కర రావు పాల్గొన్నారు...

ఇతర శాఖల పనులు కేటాయించవద్దని వీఆర్ఓలు వినతి

విశాలాంధ్ర-వేపాడ: రెవెన్యూ పనులతో సతమతమవుతున్న సమయంలో గ్రామ రెవెన్యూ అధికారులకు ఇతర శాఖల పనులు కేటాయించడం వలన పని ఒత్తిడికిలోనై వ్యాధుల బారిన పడుతున్నామని వీఆర్వోల పనిఒత్తిడిని గుర్తించి ఇతర శాఖల పనులు కేటాయించ వద్దంటూ మండల వీఆర్ఓలు మండల తాసిల్దార్ జె.రాములమ్మకు వినతిపత్రం అందజేశారు.సి.సి.ఎల్.ఏ జారీ చేసిన ఆదేశాలను తూచా తప్పకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు.గ్రామ రెవెన్యూ అధికారులు ప్రస్తుతం నీటి సంఘం ఎన్నికలకు సంబంధించి ఓటర్ జాబితాలు తయారు చేయడంలో నిమగ్నమై ఉన్నారని అలాగే మరో పక్క రీ-సర్వే రెవెన్యూ గ్రామ సభలు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు కార్యక్రమం జనరల్ ఓటర్ లిస్టులో తయారీలో డోర్ టు డోర్ సర్వే శని ఆదివారం సెలవు రోజుల్లో ప్రత్యేక క్యాంపెయిన్డే బిఎల్ఓ విధులతో పాటు మోటివేషన్ వంటి వివిధ రకములైన రెవిన్యూ పనులు నిర్వహిస్తూ పని భారంతో ఇబ్బంది పడుతూ ఉంటే ఈ మధ్యకాలంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో వీఆర్ఓలను కూడా సచివాలయ సిబ్బందితో ప్రతి నెల ఒకటో తేదీన ఉదయం 5 గంటలకే హాజరై పెన్షన్ల పంపిణీ చేయించడం రెగ్యులర్ రెవిన్యూ పనుల్లో భాగంగా ఆదాయ కుల ధ్రువీకరణ పత్రాలు, ఎఫ్ఎంసీలు, కోర్టు వాయిదాలు, నీటి తీరువా డిమాండ్ తయారు చేయుట ప్రస్తుతం వీఆర్ఓ లకు అనేక రకమైన రైస్ మిల్లులు దగ్గర కస్టోడియల్ అధికారిగా రాత్రి పగలు డ్యూటీలు మరోపక్క జమాబంది రికార్డులు తయారు చేయాలని ఒత్తిడి చేస్తున్నారన్నారు.మరోపక్క అనేక రకాలైన విధులతో సతమతవతమవుతుంటే ఇప్పుడు ప్రతి సచివాలయంలో స్కిల్ డెవలప్మెంట్ సర్వే చేయుట కొరకు ఇతర శాఖల పనులు కూడా రెవెన్యూ అధికారులకు అప్పగించడం ఇబ్బందికరంగా ఉందన్నారు.గ్రామ రెవెన్యూ అధికారులు చేసే రెవెన్యూ విధులను ఇతర శాఖల అధికారులు చేయరు అలాగే గ్రామ వార్డు సచివాలయాల్లో ప్రత్యేక కంప్యూటర్ గాని స్టేషనరీ కూడా మా సొంత సొమ్ము కాల్చుకుంటున్నామని వాపోతున్నారు.రెవిన్యూ శాఖ ఉన్నతాధికారులు చెప్పిన పనులు ఎంత కష్టమైన పనులైన రాత్రులు పగలు అన్న తేడా లేకుండా సెలవు రోజుల్లో కూడా రెవిన్యూ పనులు చేస్తున్నామన్నారు.ఇవి కాకుండా పంచాయితీకి సంబంధించిన ఇతర విధులు ఇంటి పన్నులు కూడా వసూలు చేయాలని అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని గ్రామ రెవెన్యూ అధికారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్థాయిలో రెవెన్యూ అధికారులు ఇతర శాఖల పనులు కేటాయించడంతో మానసిక ఒత్తిడికి గురవలసి వస్తుందన్నారు.ఇప్పటికైనా జిల్లా అధికారులు రాష్ట్రస్థాయిలో సి సి ఎల్ ఏ వారు జారీ చేసే జీ.ఓ ప్రకారం ఇతర శాఖల పనులు కేటాయించి వద్దని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని వీటిని జిల్లా మండల స్థాయిలో తక్షణమే అమలు చేసి గ్రామ రెవెన్యూ అధికారులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ముక్తకంఠంతో కోరుతు న్నారు. ఈ మేరకు మండల తాసిల్దార్ జె. రాములమ్మకు వినతిపత్రం అందజేసి వారి కష్టాలను జిల్లా అధికారులకు నివేదించాలని మండల విఆర్ఓల సంఘం నాయకులు దేక్క ప్రసాదు,అప్పల రామ్, బాల భాస్కర్, శ్రీనివాసరావు, తాతారావు, సన్యాసి నాయుడు, కొండమ్మ, సత్యవతి,తదితర విఆర్ఓలు డిమాండ్ చేస్తున్నారు.

కుళాయి పన్ను బకాయిలను తక్షణమే చెల్లించాలి

నగరపాలక సంస్థ కమిషనర్ నల్లనయ్య

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్ : విజయనగరం వ్యాప్తంగా కుళాయి పన్ను బకాయిలను తక్షణమే చెల్లించాలని, లేనిపక్షంలో కనెక్షన్లను తొలగించి వేస్తామని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి.నల్లనయ్య స్పష్టం చేశారు. కుళాయి పన్నులు వసూళ్ళకై ప్రత్యేక కార్యాచరణ రూపొందించామని, దీని ప్రకారం ప్రత్యేక డ్రైవ్ ను చేపట్టి కుళాయి పన్నుల వసూళ్లకు సిబ్బందిని ఏర్పాటు చేసామన్నారు. దీంతో ఆయా సచివాలయ పరిధిలో కార్యదర్శులు, కుళాయి పన్నులు వసూళ్లకు కృషి చేస్తున్నారన్నారు. ఈ క్రమంలో మొండి బకాయిలు ఉన్నట్లయితే తక్షణమే చెల్లించాలని అలాగే ఉన్న బకాయిలను కూడా చెల్లించాలని తెలిపారు. ఎంతో వ్యయంతో నీటి సరఫరా పంపిణీ చేపడుతున్నామని ఈ క్రమంలో ఆర్థిక భారం కాకుండా ప్రజలు కూడా సహకరించి కుళాయి పన్నులను తక్షణమే చెల్లించాలని తెలిపారు..

పరమేశ్వరుని అనుగ్రహం అందరిపై ఉండాలి

విశాలాంధ్ర-చీపురుపల్లి: పరమేశ్వరుని అనుగ్రహం ప్రతి ఒక్కరి పైన ఉండాలని, కార్తీక మాసం సందర్భంగా ప్రతి ఒక్కరిని ఆశీర్వదించాలని కోరుతూ చీపురుపల్లి జడ్పిటిసి వలి రెడ్డి శిరీష, వలి రెడ్డి శ్రీనివాసరావు దంపతులు ప్రత్యేక పూజలను సోమవారం నిర్వహించారు. కార్తీక కార్తీక మాసం రెండో సోమవారం సందర్భంగా శివాలయాలు శివనామ స్మర్ణ తో మారుమోగాయి. శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి దేవస్థానం ఆలయంలో పరమశివునికి చీపురుపల్లి జడ్పిటిసి ప్రతినిధి విజయనగరం జిల్లా వైసీపీ కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, శివాలయం డైరెక్టర్ ప్రభాత్ కుమార్, పి. గణేష్ ప్రత్యేక పూజలు చేశారు. సూర్యుడు తులా సంక్రమణలో ప్రవేశించగానే గంగా నది ద్రవరూపం ధరించి సమస్త నదీ జలాల నందు చేరుతుంది ఈ జలాశయం లో విష్ణు వ్యాపించి ఉంటాడు కనుక కార్తీక స్నానం చేసిన వారికి పుణ్యప్రదం హపికూప నదిస్నాన జపాలను ఆచరించేవారు ఆకర్షణ ఏమైనా అశ్వమేధం ఫలాన్ని పొందుతారని విశ్వాసం అని అన్నారు.

పాత విమానాశ్రయ భూములను పరిశీలించిన ఆర్డిఓ, నావీ అధికారులు

విశాలాంధ్ర-బాడంగి: సుమారు 7 దశాబ్దాల నుంచి నిరుపయోగంగా ఉన్న పాత విమానాశ్రమ భూముల ను మంగళవారం ఆర్డిఓ రామ్మోహ న్రావు, విశాఖపట్నం ఎన్‌ఏడి చెందిన నావి అధికారులు పరిశీలించారు. ఈ ప్రాంతంలో ఆయుధ నిల్వ కర్మాగారం ఏర్పాటు చేయడం కోసం ఈ భూములను పరిశీలించినట్లు అధికారుల ద్వారా తెలుస్తుంది. ఈ భూములతో పాటు సుమారు 1787 ఎకరాల భూమి కర్మాగారం నిర్మాణం కోసం అవసరము అవుతుందని వారు పేర్కొన్నారు. గతంలో కూడా ఈ భూములు పరిశీలించారు. అయితే ఏ కారణం చేతగాని ఆనాటి ప్రభుత్వం అధికారులు ఇప్పటివరకు ఎటువంటి అభివృద్ధి చేపట్టకుండా విమానాశ్రయం భూమిని నిరుపయోగంగా ఉంచారు. మళ్లీ అధికారులు ఈ భూములను పరిశీలించడం తో స్థానికుల్లో అభివృద్ధిపై ఆశలు ఏర్పడుతున్నాయి. ఏది ఏమైనా పాత విమానా శ్రయం భూములను ఉపయోగంలో తీసుకొచ్చి, ఈ ప్రాంత అభివృద్ధికి పాల కులు అధికారులు కృషిచేస్తే బాగుంటుందని పలు గ్రామాలకు ప్రజలు కోరుతున్నారు.

అసెంబ్లీ సమావేశాలకు వెళ్లకుంటే పదవులకు రాజీనామా చేయండి...

లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాజ్జీ

విశాలాంధ్ర-విజయనగరం రూరల్ : రాష్ట్ర ప్రభుత్వంలో వరిపాలనా వరంగా జరుగు తున్న పొరపాట్లు ఎత్తిచూపి ప్రజల పక్షాన నిలబడి పోరాటం చెయ్యవలసిన వైకాపా ఎమ్మెల్యేలు అసెంబ్లీ సమావేశాలకు వెళ్లకూడదని నిర్ణయం తీసుకుంటే వెంటనే తమ పదవులకు రాజీనామాలు చేస్తే మంచిదని, ప్రజాస్వామ్య వ్యవస్థపై నమ్మకం ఉండే వారిని ప్రజలు ఎన్నుకుంటారని లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాజ్జీ అన్నారు. మంగళవారం విజయనగరం జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి నిర్ణయాన్ని ప్రజలు తీవ్రంగా తప్పు పడుతున్నారని ప్రతిపక్ష హెూదా ఇవ్వకపోతే అసెంబ్లీ కి వెళ్లను అని జగన్మోహన్ రెడ్డి అనడం సరికాదని, పదకుండు మంది ఎమ్మెల్యేలు రాష్ట్ర శాసనసభలో అనేక సమస్యలు లెవనెత్తి ప్రజల మద్దతు పొందవచ్చునని, ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలకి తాను వెళ్లకుండా ఎమ్మెల్సీలు శాసనమండలిలో ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీయాలని జగన్ చెప్పడం కామెడీగా ఉందని భీశెట్టి ఎద్దేవా చేశారు, అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న ప్రతి సారి జగన్ ఏదో ఒక సాకు వెతుకుతున్నట్టు కనిపిస్తోందని, ప్రజాస్వామ్య వ్యవస్థపట్ల నమ్మకంతో వ్యవహరిం చాలని, శాసనసభ సమావేశాలను ప్రజా సమస్యల పరిష్కర వేదికగా చూడలిగాని రాజకీయ పార్టీల పోరాట వేదిక లా చూడవద్దని ఇదే పద్దతిని జగన్మోహన్ రెడ్డి కొనసాగిస్తే పూర్తిగా ప్రజలకు దూరమవ్వడం ఖాయమని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా ప్రతినిధి అల్లంశెట్టి నాగభూషణం, పౌర వేదిక జిల్లా కార్యదర్శి జలంత్రి రామచంద్ర రాజు, తుమ్మగంటి రామ్మోహన్ పాల్గొన్నారు.

మీసాలకు గురజాడ సాహితీ పురస్కారం

విశాలాంధ్ర-బొబ్బిలి : గురజాడ సాంస్కృతిక సమాఖ్య విజయనగరం వారు నవంబర్ 30న జరిగే గురజాడ సాహితీ చైతన్యోత్సవంలో భాగంగా నిర్వహించిన జాతీయ స్థాయి కవితల పోటీలో ఉత్తమ కవిత రచించిన అప్పలరాజుపేట వాసి,బొబ్బిలి నాయుడు కోలనీ కి చెందిన గణితోపాధ్యాయులు, కవి,రచయిత మీసాల చినగౌరి నాయుడు ని గురజాడ ఉత్తమ కవితా పురస్కారానికి ఎంపిక చేసినట్లు, సంస్థ నిర్వాహకులు కాపుగంటి ప్రకాష్,శ్రీ జక్కు రామకృష్ణ, మానాప్రగడ సాహితీ ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ 30న జరిగే గురజాడ విశిష్ట పురస్కార మహోత్సవంలో పై వీరిని గురజాడ ఉత్తమ సాహితీ పురస్కారంతో గౌరవించుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. గురజాడ ఉత్తమ సాహితీ పురస్కారానికి నన్ను ఎంపిక చేయడం సాహితీ ప్రయాణంలో నాకు దక్కిన గొప్ప గౌరవంగా భావిస్తున్నానని, ప్రముఖ కవి కిలపర్తి దాలినాయుడు ప్రోత్సహిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని, పురస్కార గ్రహీత మీసాల చినగౌరినాయుడు అన్నారు. గురజాడ పురస్కారం పొందిన సందర్భంగా ప్రముఖ కవి, రచయిత కిలపర్తి దాలినా యుడు, తెలుగు వెలుగు అధ్యక్షులు మూర్తి, కార్యదర్శి నారాయణరావు ,గ్రీన్ బెల్ట్ అధ్యక్షులు రమణమూర్తి, ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

కోళ్ళ... కి బీసీ కోటాలో నామినేటెడ్ పదవి ఇవ్వాలి

- నాయకులు, కార్యకర్తలు అభిప్రాయాలను గుర్తించాలి
- పార్టీ కోసం పనిచేయని వారికి పదవులా?



విశాలాంధ్ర-రాజాం: రాజాం. తెలుగుదేశం పార్టీ స్థాపించిన నాటి నుండి ఆ పార్టీని, పార్టీ సిద్ధాంతాల కు కట్టుబడి పనిచేసిన వ్యక్తి,పార్టీ ఇచ్చిన ప్రతి పని స్వంత పనిగా భావించి పార్టీని భలోపేతం చేసిన నాయకుడు రాజాం నియోజకవర్గం సంతకవిటి మండలానికి చెందిన కోళ్ళా అప్పలనాయుడు పేరు తెలియన వ్యక్తి ఎవరు ఉండరంటే అతిశయోక్తి కాదు. ఆయన పేరు చెప్పగానే ప్రజలకు గుర్తొచ్చేది తెలుగుదేశం పార్టీ నాయకుడని సంతకవిటి మండలంలో మకుటం లేని మహారాజుగా పేరు సంపాదించిన నాయకుడు కోళ్ళా అప్పలనాయుడు. మూడుసార్లు సంతకవిటి మండలం ఎంపీపీగా, రెండు పర్యాయాలు జడ్పిటిసిగా, గెలిచిన ఘనత కోళ్ళా అప్పలనాయుడు కే దక్కుతుంది. నాలుగవ సారి సంతకవిటి మండల ఎంపీపీగా కోళ్ళా అప్పలనాయుడు ప్రతిపాదించిన అభ్యర్థిని తెలుగుదేశం పార్టీ నుంచి గెలిపించి సంతకవిటి మండలంలో తెలుగుదేశం పార్టీకి ఎదురు లేదు అని చాటి చెప్పిన నాయకుడు కోళ్ల అప్పలనాయుడు 2024 సంవత్సరంలో జరిగే ఎన్నికల్లో ఇచ్ఛాపురం,పలాస నియోజకవర్గం ఎన్నికల పరిశీలకునుగా తెలుగుదేశం పార్టీ ఆయనకు బాధ్యతలను అప్పజెప్పింది. అనునిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యలను తీర్చిన నాయకుడు కోళ్ళా అప్పలనాయుడు. సంతకవిటి మండలంలో ప్రజలకు ఏ సమస్య వచ్చినా మీకు నేను అండగా ఉంటాను అంటూ భరోసా ఇచ్చిన నాయకుడు. పార్టీ కష్టకాలంలో కూడా తెలుగుదేశం పార్టీని విడవకుండా ఉన్న నాయకుడు కోళ్ళా అప్పలనాయుడు అలాంటి నాయకుడికి కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నామినేటెడ్ పదవుల్లో కోళ్ళా అప్పలనాయుడుకు సముచిత స్థానం కల్పించకపోవడంతో రాజాం నియోజకవర్గంలో అత్యంత ఎక్కువ ఓటర్లు ఉన్న బీసీలు అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో తెలుగుదేశం పార్టీ కోసం పని చేయని వ్యక్తులకు, ప్రజలలో పేరు తెలియని వ్యక్తులకు నామినేటెడ్ పదవులు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు విమర్శిస్తున్నారు. పార్టీని నమ్ముకున్న వారికి కాకుండా ఎప్పుడో చుట్టపు చూపుకి వచ్చిన వారికి నామినేటెడ్ పదవులు ఇవ్వడం పార్టీ కార్యకర్తలుగా జీర్ణించుకోలేక పోతున్నామని కార్యకర్తల ఆవేదన చెందుతున్నారు. కోళ్ళా అప్పలనాయుడు కి నామినేటెడ్ పదవి ఇవ్వాలని మంగళవారం చీపురుపల్లి రోడ్ లో ఉన్న నటరాజ కళ్యాణ మండపంలో బీసీ సంఘం ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి పలు మండలాల నుండి, గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కోళ్ల అప్పలనాయుడు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని తెలుగుదేశం పార్టీ కోసం నిరంతరం పనిచేసిన నాయకుడికి నామినేటెడ్ పదవి ఇవ్వక పోవడం నిరాశ కలిగిందని, పదవి ఇవ్వకపోవడానికి ఆయన చేసిన తప్పేంటో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లు చెప్పాలని తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం నాయకులు కోరుతున్నారు. కోళ్ళా. అప్పలనాయుడుకు నామినేటెడ్ పదవి కోసం రాజాం నియోజకవర్గంలో ఉన్న బీసీలు అందరం తమ అభిప్రాయాలను మెమొరాండం ద్వారా రాజాం నియోజక వర్గం ఎమ్మెల్యే కొండ్రు మురళీమోహన్ కి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకి తెలియజేస్తామన్నారు. సంతకవిటి మండలంలో జరిగిన పార్టీ కార్యక్రమాలకుముఖ్య అతిథిగా విచ్చేసిన కింజ రాపు అచ్చం నాయుడు, కింజరాపు రామ్మోహన్ నాయుడు చాలా సందర్భాలలో కోళ్ళా అప్పలనాయుడుకి మా సహాయ సహకారాలు ఎప్పుడూఉంటాయని, పార్టీలో ఆయనకు ప్రత్యేకమైన హోదా వచ్చే విధంగా మా సహాయ సహకారాలు అందిస్తామని చెప్పి నాయకులు ప్రభుత్వం నామినేటెడ్ పదవులు ప్రకటించినప్పుడు అచ్చం నాయుడు, రామ్మోహన్ నాయుడు మౌనంగా ఉండడం ఎంతవరకు సమంజసమని కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మా కార్యకర్తల ఆవేదనను అర్థం చేసుకొని కోళ్ళా అప్పల నాయుడు కి నామినేటెడ్ పదవి ఇచ్చి గౌరవించాలని పార్టీ నాయకులుగా కార్యకర్తలుగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,కూటమి ప్రభుత్వాన్ని వేడుకుంటున్నాము. కార్యక్రమంలో మొయి నారాయణ అప్పుడు, తమ్మినేని సింహాచలం, శాసపు రమేష్, శాసపు వెంకటరమణ, పొట్టా చిట్టిబాబు,గార గున్నం నాయుడు, చల్లా శ్రీరాములు, లోలుగు వెంకట నాయుడు, పెంకి గౌరేశ్వరరావు, జనసేన పార్టీ తరపున సూర్యనారాయణ, కోళ్ల అప్పలనాయుడు అభిమానులు,టీడీపీ, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

శానిటేషన్‌పై సర్వే చేస్తున్న పంచాయితీ సిబ్బంది



విశాలాంధ్ర-తెర్లాం: మండ లంలో మంగళవారం పంచాయతీ సిబ్బంది తెర్లాం పంచాయతీ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న తేజ్ శానిటేషన్ సర్వే చేశారు. అందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి బాత్రూంలో ఉన్నవి, లేనివి పరిశీలించి వివరాలు నమోదు చేశారు.

విద్యార్థుల ఆధార్ నమోదు వేగవంతం చేయాలి

ఎంఈఓ బాలభాస్కరరావు



విశాలాంధ్ర-వేపాడ: విద్యావ్యవస్థలో విద్యార్థుల చదువుకు సంబంధించి వారి ఆధార్ కార్డులతో ముడిపడి ఉన్నందున పాఠశాల రికార్డులలో నమోదైన పేర్లతో పాటు జనన ధ్రువీకరణ నమోదు ఆధార్ కార్డులలో ఒకేలా ఉండడాలని తద్వారా తప్పులు సరిచేసుకునేందుకు ఆధార్ ప్రక్రియ వేగవంతం చేయాలని మండల విద్యాశాఖ అధికారి పి. బాల భాస్కరరావు అన్నారు.మండల కేంద్రమైన వేపాడ శివారు బక్కు నాయుడుపేటలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటుచేసిన విద్యార్థుల ఆధార్ నమోదు కేంద్రంను మంగళవారం ఆయన సందర్శించి విద్యార్థుల వివరాలు నమోదు చేయడంలో ప్రగతిని పరిశీలించారు.అలాగే విద్యార్థులందరూ ఆధార్ కార్డులో తప్పు ఒప్పులను సవరించుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ యు.ఉషారాణి ఆధార్ నమోదు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్ లో ఎక్కువ కేసులు రాజీ చేయాలి

జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయి కళ్యాణ్ చక్రవర్తి

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్: డిసెంబర్ 14 న జరగబోయే జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు రాజీ చేయాలని జిల్లా ప్రధాన న్యాయ మూర్తి బి. సాయి కళ్యాణ్ చక్రవర్తి, అన్నారు. ఉమ్మడి జిల్లాలైన, విజయనగరం మరియు పార్వతీపురం మన్యం జిల్లాలలోని ఉన్న న్యాయమూర్తులు అందరితో. మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి. సాయి కళ్యాణ్ చక్రవర్తి, మాట్లాడుతూ, రాజీ పడదగిన క్రిమినల్ కేసులను, మోటార్ ప్రమాద భీమా కేసులు, బ్యాంకు కేసులు, చెక్కు బౌన్స్ కేసులు, మనీ కేసులు, ప్రామిసరీ నోట్ కేసులు, ఎలక్ట్రిసిటీ కేసులు, ఎక్సైజ్ కేసులు, ల్యాండ్ కేసులు, కుటుంబ తగాదాలు వాటర్ కేసులు, మున్సిపాలిటీ కేసులు మరియు ప్రి లిటిగేషన్ కేసులు, ఇరు పార్టీల అనుమతితో రాజీ మార్గంలో శాశ్వత పరిస్కారం చేయాలని తెలిపారు. .ఈ కార్యక్రమం లో అదనపు జిల్లా న్యాయమూర్తులు ఎం మీనా దేవి , అప్పల స్వామి , పద్మావతి, టీ.వీ రాజేష్ కుమార్ సీనియర్ సివిల్ జడ్జి మరియు కార్యదర్శి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, విజయనగరం వారు పాల్గొన్నారు.

జీవితాలను నాశనం చేసే మాదక ద్రవ్యాలను సంకల్పంతో నియంత్రిద్దాం

విశాఖపట్నం రేంజ్ డిఐజి గోపీనాథ్ జట్టి

డ్రగ్స్ వినియోగం శృతిమించితే ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని యువతను హెచ్చరించిన జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: మాదక ద్రవ్యాల వల్ల కలిగే దుష్ప్రభా వాలను యువతకు వివరించి, వారిని చైతన్యపర్చి, మాదక ద్రవ్యాలపై పోరాటం చేసేందుకు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "సంకల్పం" కార్యక్రమాన్ని నవంబరు 12న విజయనగరం పట్టణం ప్రభుత్వ వైద్య కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశాఖపట్నంరేంజ్ డిఐజి గోపీనాథ్ జట్టీ, ఐపిఎస్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా విశాఖపట్నం రేంజ్ డిఐజి గోపీనాథ్ జట్టీ మాట్లాడుతూ - యువతను మాదక ద్రవ్యాలకు ఆకర్షితులు కాకుండాను, అలవాటు నుండి దూరం చేసేందుకు, వారిలో చైతన్యం నింపేందుకు విశాఖ రేంజ్ పరిధిలోని ఐదు జిల్లాల్లో 'సంకల్పం' కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాదక ద్రవ్యాలను నియంత్రించేందుకు రూపొందించిన 100రోజుల ప్రణాళికలో భాగంగా పోలీసుశాఖ గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల నియంత్రణకు ప్రతీరోజూ చర్యలు చేపడుతుందన్నారు. ఇటీవల కాలంలో 10 వేల ఎకరాల్లో గంజాయి పంటను నాశనం చేసి, 3000మందిని అరెస్టు చేసామన్నారు. గంజాయి పండించే రైతుల జీవనోపాధికి పెద్ద పీట వేస్తూ, ప్రత్యామ్నాయ పంటలను పండించేందుకు విత్తనాలను, మొక్కలను ఏజన్సీ ప్రాంతాల్లో ఉచితంగా అందించామన్నారు. మాదక ద్రవ్యాలకు నియంత్రణకు అరెస్టుల కంటే అవగాహన కల్పించేందుకు ప్రాధాన్యత కల్పిస్తున్నామన్నారు. మారుతున్న కాలంతోపాటు ప్రస్తుతం డ్రగ్స్, సైబర్ క్రైం, సోషల్మీడియా నేరాలు, మహిళలపై అఘాయిత్యాలు పెరిగాయని, వీటిని నియంత్రించేందుకు పోలీసుశాఖ కూడా కొన్ని నైపుణ్యాలను మెరుగుపర్చుకోవలసిన అవసరం ఉందన్నారు. సోషల్ మీడియాలో వచ్చే సందేశాల్లో వాస్తవాలను నిర్ధారించు కోకుండా ఆయా సందేశాలను ఇతరులకు పంపడం నేరమన్నారు. అంతేకాక డిజిటర్ అరెస్టు, డిజిటల్ కోర్టు, ట్రాయ్, పార్శిల్స్, ఫెడెక్స్ కొరియర్ పేరుతో వచ్చే ఫోను కాల్స్ ను నమ్మవద్దని, అటువంటి కాల్స్ కు ఎవ్వరూ స్పందించ వద్దన్నారు. ఈ తరహా కాల్స్ వచ్చినపుడు నంబర్లును నోట్ చేసుకొని, 1930కు లేదా సైబర్ క్రైం పోర్టల్ లో ఫిర్యాదు చేయాలన్నారు. ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల ప్రభావం ఏవిధంగా ఉంటుంది, కెరియర్, మానవ జీవితాలను ఏవిధంగా నాశనం చేస్తాయన్న విషయాలు వైద్య వృత్తి చేపట్టనున్న విద్యార్థులకు తెలుసునన్నారు. డ్రగ్స్ నియంత్రణ అన్నది సమాజానికి పెద్ద ఛాలెంజ్ గా మారిందన్నారు. మాదక ద్రవ్యాలను నియంత్రించేందుకు అరెస్టులు చేపట్టేకంటే అవగాహన కల్పించడంతోనే నిర్మూలించ వచ్చునని భావించి యువతలో చైతన్యం తీసుకొని వచ్చి, వారిని మాదక ద్రవ్యాల వైపు ఆకర్షితులు కాకుండా ఉండేందుకు, వాటి అలవాటు నుండి బయటపడేందుకు 'సంకల్పం' కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. విద్యార్థులు ఒకసారి డ్రగ్స్ ను వినియోగిస్తే ఏమీ కాదన్న భ్రమలో ఉంటారని, కాని డ్రగ్స్ వినియోగించడం ప్రారంభిస్తే త్వరితగతిన బానిసలుగా మారుతారన్న వాస్తవాన్ని ప్రతీ ఒక్కరూ గ్రహించాలన్నారు. డ్రగ్స్ కు బానిసలుగా మారిన యువతకు వారి చెడు అలవాట్లుకు సరిపడే డబ్బులు లేక చిన్నచిన్న దొంగతనాలకు పాల్పడి దురదృష్టవసాత్తు నేరస్థులుగా మారుతున్నారన్నారు. హత్య నేరంకు పాల్పడిన వ్యక్తికి యావజ్జీవ కారాగార శిక్ష 14సం.లుజైలు శిక్ష విధిస్తే, గంజాయి కేసుల్లో నిందితులుగా పట్టుబడిన వారికి 20 సం.లు వరకు జైలుశిక్షను న్యాయ స్థానాలు విధిస్తున్నాయంటే, గంజాయి అక్రమ రవాణ, వినియోగం, విక్రయాలు ఎంతటి తీవ్రమైన నేరమోనన్న విషయాన్ని యువత గుర్తించాలన్నారు. పదే అవకాశం కూడా ఉందన్నారు. కావున, విద్యార్థులు మాదక ద్రవ్యాలకు అలవాటు పడకుండా ఉండాలని, ఒకవేళ అలవాటు పడిన వారెవరైనా ఉంటే ఎటువంటి సంకోచం లేకుండా డీ అడిక్షన్ సెంటరులో ప్రాథమిక స్థాయిలో చికిత్స పొందితే, వాటి నుండి బయట పడవచ్చునని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అన్నారు. విజయనగరం ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. పద్మలీల మాట్లాడుతూ ఎక్కువగా యువత మాదక ద్రవ్యాల ప్రభావానికి గురవుతూ తమ జీవితాలను, భవిష్యత్తును ఏవిధంగా నాశనం చేసుకుంటున్నారన్న విషయాన్ని జిల్లా పోలీసుశాఖ చక్కగా వివరించిందన్నారు. డ్రగ్స్ రహిత రాష్ట్రం, దేశంగా మార్చేందుకు అందరూ సంఘటితమై మాదకద్రవ్యాల దుష్ప్రభావాలను వివరించి, అవగాహన కల్పించి, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డా? ఎస్. అప్పల నాయుడు మాట్లాడుతూ - మాదక ద్రవ్యాలకు అలవాటుపడిన వారికి చికిత్సను అందించే కంటే వాటి బారిన పడకుండా అవగాహన కల్పించడమే ప్రధానమని, అందుకు అవసరమైన సహాయ, సహకారాలను పోలీసుశాఖకు వైద్య విద్యార్థులు అందించాలని కోరారు. మాదక ద్రవ్యాల వలన కలిగే దుష్ప్రభావాలను తెలియపరుస్తూ జిల్లా పోలీసుశాఖ రూపొందించిన పవర్పాయింట్ ప్రెజెంటేషను, ప్రదర్శించిన వీడియోలు విద్యార్థులను ఎంతగానో ఆలోచింపజేసాయి. మాదక ద్రవ్యాలను నియంత్రించుటలో భాగంగా వైద్య కళాశాల విద్యార్థులు, ప్రొఫెసర్లు, యాజమాన్యం, స్థానిక ఇన్స్పెక్టరుతో యాంటీ డ్రగ్స్ కమిటీని ఏర్పాటు చేసారు. మాదక ద్రవ్యాలపై యువతకు, విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా రూపొందించిన బ్రోచర్ను విద్యార్థులకు అందజేసారు. డ్రగ్స్ పట్ల విద్యార్థులకు అవగాహన ఎంత వరకు ఉందో తెలుసుకొనేందుకు ప్రత్యేకంగా తయారు చేసిన క్వచ్చన్ పేపరును విద్యార్థులకు అందజేసి, జవాబులు రాబట్టారు. మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామని, తమ చుట్టూ ఉన్న వారిని కూడా మాదక ద్రవ్యాలకు దూరం చేసేందుకు తమవంతు కృషి చేస్తామని విద్యార్థులతో విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు ప్రతిజ్ఞ చేయించారు. కళాశాల విద్యార్థులను డ్రగ్స్ వినియోగం, కలిగివున్న వారి సమాచారంను అందించేందుకు కళాశాల్లో డ్రాప్ బాక్సు లను జిల్లా పోలీసులు ఏర్పాటు చేసారు. అదే విధంగా డ్రగ్స్ అలవాటు పడిన విద్యార్థులను బయటపడేందుకు సహాయాన్ని అందించేందుకు యాంటీ డ్రగ్స్ కమిటీలను ఏర్పాటు చేసారు. జిల్లా వ్యాప్తంగా అన్ని కళాశాలల్లో సంకల్పం కార్యక్రమాన్ని నిర్వహించే విధంగా చర్యలు చేపడుతున్నట్లుగా జిల్లా ఎస్పీ తెలిపారు. అనంతరం, డిఐజి గోపీనాద్ జట్టీ విజయనగరం ప్రభుత్వ వైద్య కళాశాలకు డ్రగ్స్ పట్ల అవగాహన కలిగిన కళాశాలగా ధృవపరుస్తూ సర్టిఫికేటును కళాశాల ప్రిన్సిపాల్ డా? పద్మలీల కి అందజేసారు. ఈ కార్యక్రమానికి టాస్క్ ఫోర్స్ సిఐ డా? బి. వెంకటరావు వ్యాఖ్యాతగా వ్యవహరించారు. కార్యక్రమంలో విజయనగరం ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా? పద్మలీల, ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డా? ఎస్. అప్పల నాయుడు, ప్రభుత్వ సైక్రియాటీ హెచ్.ఓ.డి. డా? మల్లిక, డిఎస్పీలు ఎం.శ్రీనివాసరావు, సిఐలు టి. శ్రీనివాసరావు, ఎవి లీలారావు, ఆర్.వి.ఆర్.కే.చౌదరి, సూరి నాయుడు, ఈ. నర్సింహమూర్తి, బి. లక్ష్మణరావు, ఎల్.అప్పల నాయుడు, బి. లలిత, ఎస్ఐలు, వైద్య కళాశా ప్రొఫెసర్స్, మెడికల్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సమస్యలపై అంబేద్కర్ విగ్రహానికి 104 సిబ్బంది వినతి

విశాలాంధ్ర-శృంగవరపుకోట టౌన్/శృంగవరపుకోట రూరల్ : మండలంలోని కొట్టం పీహెచ్సీ పరిధిలో గల 104 వాహన సిబ్బంది సమస్యల పై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మంగళవారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ తమకి నెల నెల సక్రమంగా జీతాలు చెల్లించక కుటుంబాలను పోషించటం చాలా కష్టం అవుతుంది అని ఆవేదన వ్యక్తం చేశారు. 104 సేవలను ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రము ద్వారా కేవలము 50 వేలు రూపాయల ఖర్చు తో నిర్వహించి ప్రజా దనము వృధాకాకుండా చూడాలి అని 2020 తరువాత విధుల్లో చేరిన డ్రైవర్ మరియు డి.ఈ.ఓ కు జి.ఓ 7 ద్వారా వేతనాలు ఇవ్వాలని అరబిందో యాజమాన్యం అక్రమంగా వసూలు చేసిన పి.యఫ్ సిబ్బందికి తిరిగి చెల్లించాలని కోరారు. అదేవిదంగా 74 మంది సీనియర్ డ్రైవర్లకు స్లాబ్ అమలు చెయ్యాలి అని డి. యస్సి ద్వారా నియమితులు అయిన సీనియర్ డ్రైవర్ లను అవుట్ సోర్సింగ్ లేదా కాంట్రాక్ట్ పద్దతిలో తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు ఇన్సూరెన్స్ చేయించాలి అని, ఉద్యోగులకు యాజమాన్యం నుండి రావలసిన ఇతర బకాయిలు చెల్లించే విదంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుని ఉద్యోగులకు న్యాయం చెయ్యాలి అని తెలిపారు.ఈ కార్యక్రమం లో 104 ఉద్యోగులు డ్రైవర్స్ జి, కోటారావు,బి. మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జనార్ధన స్వామి వారికి క్షీరాబ్ధి ఏకాదశి పూజలు

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని పాటూరు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ జనార్ధన స్వామి వారికి మంగళవారం క్షీరాబ్ధి ఏకాదశి పూజలు నిర్వహించారు. గ్రామస్తులు తెల్లవారుజామున 4 గంటల నుండి జనార్ధన స్వామి వారికి పంచామృత అభిషేకం, పాలాభిషేకాలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. బుధవారం సాయంత్రం 6 గంటలకు క్షీరాబ్ధి ద్వాదశి సందర్భంగా ఆలయం ఆవరణలో తులసి ధాత్రి సమేత శ్రీలక్ష్మీ నారాయణ స్వామి వారి పూజ నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ పూజా కార్యక్రమాన్ని పురస్కరించుకొని దేవాలయాల్లో దీపాలంకరణ పూజలు కూడా నిర్వహిస్తామని గ్రామస్తులు భక్తులు తెలిపారు.

బస్సు షెల్టర్ ప్రారంభించిన వాసవి క్లబ్ అంతర్జాతీయ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ రామకృష్ణ

విశాలాంధ్ర-గంట్యాడ: విజయనగరం జిల్లా గంట్యాడ మండలం రామభద్రపురం గ్రామంలో ప్రజా శ్రేయస్సు కోసం గాను బస్సు సెంటర్ ప్రయాణికులు వేచి ఉండడానికి గాను వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ 214 జిల్లా కోశాధికారి ఆత్మకూరు శ్రీనివాసరావు నిర్మించడం జరిగింది ఈ బస్సు షెల్టర్ ను వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అంతర్జాతీయ ఎడ్యుకేట్ ప్రెసిడెంట్ ఇరుకుల్ల రామకృష్ణ చేతుల మీదగా ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ వాసవి క్లబ్ సమాజంలో అనేక వర్గాల వారికి విశిష్ట సేవలను అందిస్తుందని అందులో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ గవర్నర్ ఆత్మకూరు సాంబమూర్తి రీజనల్ చైర్మన్ బాలనాగు శ్రీనివాస్ జోన్ చైర్మన్ హెచ్ నానాజీ వాసవి క్లబ్ బోనంగి అధ్యక్షులు ప్రసాద్ పాల్గొన్నారు.

ఘనంగా లక్ష తులసి దళార్చన

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : పట్టణంలోని తోటపాలెం బాలాజీ నగర్ లో వేంచేసి ఉన్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో సోమవారం లక్ష తులసి దళార్చన ఘనంగా జరిగింది. కార్తీక ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయంలో స్వామివారికి తులసి మాలలతో అలంకరించి పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పట్టణంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎన్ వి ఎస్ సూర్య భగవాన్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు భక్తులకు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఆలయ ప్రధాన అర్చకులు ఫణిహారం రంగాచార్యులు, రాధాకృష్ణమాచార్యులు, తాండూరు భాస్కరాచార్యులు అభిషేకాలు పూజాది కార్యక్రమాలను నిర్వహించారు. సోమవారం సాయంత్రం స్వామివారిని పురవీధులలో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో కమిటీ కార్యదర్శి కె.రమణాజీ, ప్రతినిధులు విజయ్ కుమార్, నరసింహ మూర్తి, శ్రీనివాసరావు, భీమ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

కుటమి ప్రభుత్వంలో ఆర్యవైశ్యులకు సముచిత స్థానం

విశాలాంధ్ర-శృంగవరపుకోట: కూటమి ప్రభుత్వంలో ఆర్యవైశ్యులకు సముచిత స్థానం కల్పించినందుకు గాను ధన్యవాదాలు సభ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యులు నానాజీ మాట్లాడుతూ కూటమిన ప్రభుత్వం ఆర్యవైశ్యలకు సముచిత ప్రాధాన్యత కల్పిస్తుందని తద్వారా ఆర్యవైశ్యుల ఐక్యతకు అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి అభినందనలు , కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ రీజనల్ చైర్మన్ బాలనాగు శ్రీనివాస్ రీజనల్ సెక్రటరీ ఆదిమూలం హరీష్ కుమార్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో ముమ్మరంగా పారిశుద్ధ్య సర్వే

ఇంటింటికీ వెళ్లి మరుగుదొడ్ల సమాచారం సేకరణ

విశాలాంధ్ర-విజయనగరం: జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో బహిరంగ మలవిసర్జనను నివారించి, పారిశుద్ధ్య పరిస్థితులను మెరుగుపరిచే లక్ష్యంతో జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ ఆదేశాల మేరకు చేపట్టిన పారిశుద్ధ్య సర్వే గత నాలుగు రోజులుగా ముమ్మరంగా జరుగుతోంది. గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్ల వినియోగాన్ని పెంచడం, మరుగుదొడ్లు లేని కుటుంబాలను గుర్తించడం, మురికికాల్వల లోపలి నుంచి వున్న తాగునీటి పైపులైన్లను గుర్తించడం వంటి అంశాలపై గ్రామస్థాయి సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో సర్వే చేపట్టి సర్వే అనంతరం లభించిన సమాచారం ఆధారంగా జిల్లా స్థాయిలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టాలన్న లక్ష్యంతో జిల్లా కలెక్టర్ డా.అంబేద్కర్ గత శుక్రవారం యీ కార్యక్రమాన్ని ప్రకటించారు. గ్రామ స్థాయిలో పంచాయతీ కార్యదర్శి, సంక్షేమ, విద్యా సహాయకులు, ఏ.ఎన్.ఎం., ఆశ కార్యకర్త, గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు, కార్యదర్శులతో కూడిన బృందం శనివారం నుంచి ప్రారంభించి గత నాలుగు రోజులుగా జిల్లాలోని 777 పంచాయతీల్లో ఇంటింటికీ వెళ్లి సమాచారాన్ని సేకరిస్తున్నారు. జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు ఇప్పటికే పలు గ్రామాల్లో పర్యటించి క్షేత్ర స్థాయిలో జరుగుతున్న సర్వేను పర్యవేక్షించారు. ఆయా మండలాల్లో ఎంపిడిఓలు, ప్రత్యేక అధికారులు యీ సర్వేపై గ్రామాలకు వెళ్లి సమాచార సేకరణ జరుగుతున్న తీరును తెలుసుకుంటున్నారు. ఇంటింటికీ వెళ్లి సమాచార సేకరణ చేస్తున్న సిబ్బంది కుటుంబాలకు వ్యక్తిగత మరుగుదొడ్లు వున్నాయా లేదా, వుంటే వాటిని వినియోగిస్తున్నారా లేదా ఇతర అవసరాలకు వినియోగిస్తున్నారా అనే అంశాలను సర్వే బృందాలు తెలుసుకుంటున్నాయి. దీనితోపాటు మరుగుదొడ్లు వున్నట్లయితే వాటి అవుట్‌లెట్లను డ్రైనేజీ కాల్వలతో అనుసంధానించారా లేదా సెప్టిక్ ట్యాంక్ లోకి విడిచి పెడుతున్నారా అనే సమాచారం కూడా సేకరిస్తున్నారు. సెప్టిక్ ట్యాంక్ లేకుండా మరుగుదొడ్లను నిర్మించిన ఇళ్లకు ట్యాంకులు నిర్మించేందుకు తగిన స్థలం వుందా లేదా అనే విషయాన్ని కూడా గుర్తిస్తున్నారు. మరుగుదొడ్లు లేని కుటుంబాలకు మరుగుదొడ్లు మంజూరుచేస్తే వాటిని నిర్మించుకునేందుకు తగిన స్థలం అందుబాటులో వుందా లేదా అనే అంశాలపై సమాచారాన్ని ఆరా తీస్తున్నారు. గ్రామాల్లో డ్రైనేజీలలో వున్న పైపులైన్ల వివరాలు కూడా తెలుసుకుంటున్నారు. ఎంత నిడివిగల పైపులైన్లు డ్రైనేజీలలో వున్నదీ సమాచారం సేకరిస్తున్నారు. దీని ఆధారంగా రాబోయే రోజుల్లో ఎన్ని కిలోమీటర్ల పైపులైన్లను మార్పు చేయవలసి వుంటుందో గుర్తించి నివేదికలు రూపొందిస్తారు. గ్రామాల్లో బహిరంగ మలవిసర్జన ఏమేరకు జరుగుతుందో కూడా గుర్తిస్తారు. ఏయే ప్రదేశాల్లో జరుగుతుందో తెలుసుకొని నివేదికలో పొందుపరుస్తారు. గ్రామస్థాయి కమిటీలు బుధవారంతో క్షేత్రస్థాయిలో సమాచార సేకరణ పూర్తిచేసి మండల స్థాయి కమిటీలకు నివేదిస్తాయి. మండలస్థాయిలో యీ సమాచారాన్ని నివేదిక రూపంలో జిల్లా కలెక్టర్‌కు అందజేసిన తర్వాత జిల్లా స్థాయి కమిటీలో చర్చించి పారిశుద్ధ్యం తదుపరి కార్యాచరణ రూపొందిస్తారు. ఈ నివేదికలపై జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ నేతృత్వంలోని ఆరుగురు జిల్లా అధికారులతో కూడిన జిల్లాస్థాయి కమిటీ పారిశుద్ధ్యంపై ప్రత్యేక కార్యాచరణను రూపొందిస్తుంది. నెలాఖరులోగానే ప్రత్యేక కార్యాచరణను ప్రారంభించి జిల్లాను వ్యాధుల రహితంగా రూపొందించే దిశగా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు.

అవనాపు విక్రమ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరిన 34వ డివిజన్ వైసీపీ నాయకులు, కార్యకర్తలు

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్: విజయనగరం కార్పోరేషన్ పరిధిలోని 34వ డివిజన్ లోని ఇందిరానగర్ కు చెందిన ముడసల శ్రీనివాసరావు, గెద్ద రామునాయుడు, వాసుదేవ తరుణ్ తేజల ఆధ్వర్యంలో 35 కుటుంబాలు అవనాపు విక్రమ్ సమక్షంలో మంగళ వారం జనసేన పార్టీలో చేరారు. విక్రమ్ వారందరికీ పార్టీ కండువాలు కప్పి, పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా అవనాపు విక్రమ్ మాట్లాడుతూ అధికారం కోసం కాకుండా సిద్ధాంతాలు, ఆశయాలు కోసం పోరాడే మహోన్నత వ్యక్తిత్వం గల రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ గారి ఆశయాలు నచ్చి, ఆయన నాయకత్వంలో ప్రజాసేవ చేయదానికి జనసేన పార్టీ లోకి వచ్చిన అందరికీ మనః పూర్వక ఆహ్వానం పలుకుతున్నానని అన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలవడమే పవన్ కళ్యాణ్ లక్ష్యమని అన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా అర్హులందరికీ ప్రభుత్వం అందించే సహకారాన్ని అందే విధంగా చూడడం, జన సైనికులకు, వీర మహిళలకు కష్ట సుఖాలలో తోడు వుండడం జనసేన పార్టీ లక్ష్యమని అన్నారు. విజయనగరం జిల్లాలో జనసేన పార్టీని బలోపేతం చేసేందుకు అందరమూ కలిసికట్టుగా ముందుకు అడుగులు వేద్దామని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పుప్పల అప్పలరాజు, తురాల శ్రీనివాసరావు, పత్తిగిల్లి వెంకట్రావు, సంపత్ రాజు, షేక్ మారేశ్, త్యాడ రామకృష్ణారావు(బాలు), విడుగు సతీష్,ఎర్నింటి నరసింగరావు, వంక అప్పలరాజు, రవితేజ, ముని లక్ష్మణ రావు, సుంకరి విజయ్, మద్దిల నారాయణ రావు, ముని ప్రవీణ్,ఖాదర్,మోపాడ ప్రశాంత్,త్రినాథ్, మహేష్ పాల్గొన్నారు.

మద్యం మత్తులో వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు : ఎస్పీ వకుల్ జిందల్

- మద్యం సేవించి పట్టుబడితే రూ.10 వేలు జరిమానా లేదా జైలుశిక్ష విధిస్తున్న న్యాయస్థానాలు



విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలకు గురవ్వడం లేదా ఇతర వాహనాలను ఢీ కొట్టి ప్రమాదాలకు కారకులవుతున్నాని జిల్లా ఎస్పీ అన్నారు. ఇటువంటి వాహనదారులను కట్టడి చేసేందుకు ప్రతీ రోజూ నిర్వహిస్తున్న విజిబుల్ పోలీసింగులో ప్రత్యేకంగా డ్రైవ్ చేపడుతున్నామన్నారు. మద్యం సేవించి ప్రమాదాలకు కారకులవుతున్నారన్న విషయాన్ని తీవ్రంగా పరిగణిస్తున్న న్యాయ స్థానాలు కూడా మద్యం సేవించి పట్టుబడిన వాహనదారులపై కఠిన చర్యలకు ఉపక్రమిస్తున్నాయన్నారు. గజపతినగరం సర్కిల్ ఇన్స్పెక్టరు జి.ఎ.వి.రమణ ఆధ్వర్యంలో నవంబరు 9, 10 తేదీల్లో గజపతినగరం, బొండపల్లి పోలీసు స్టేషన్ పరిధిలో చేపట్టిన ప్రత్యేక డ్రైవ్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 6గురిపై డ్రంకన్ డ్రైవ్ కేసులు నమోదు చేసారు. పట్టుబడిన వారిలో గజపతినగరంలో ముగ్గురు (1) ఎస్.శంకరరావు, వయస్సు 27 సంఎలు (2) సిహెచ్.వేణు, వయస్సు 26 సంఎలు (3) ఆర్.మహేష్, వయస్సు 32 సంఎలు, అదే విధంగా బొండపల్లిలో ముగ్గురు (4) టి.నారాయణ, వయస్సు 32సంఎలు (5) జి.రామకృష్ణ, వయస్సు 37 సంఎలు (6) డి.అప్పన్న, వయస్సు 46 సంఎలు అను వారిని గజపతినగరం న్యాయస్థానం ముందు హాజరుపర్చగా, గజపతినగరం జె.ఎఫ్.సి.ఎమ్ మెజిస్ట్రేట్ గారు కుమారి బి.కనక మహాలక్ష్మి ఒక్కొక్కరికి రూ.10వేలు చొప్పున మొత్తం రూ. 60 వేలు జరిమానా విధించారని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. మద్యం సేవించి పట్టుబడిన వాహనదారులకు గజపతినగరం సర్కిల్ పోలీసులు కౌన్సిలింగు నిర్వహించి, రహదారి ప్రమాదాలకు కారకులు కావద్దని, ప్రమాదాలకు గురవ్వద్దని, తమపై ఆధారపడి జీవించే భార్య, పిల్లలు, ఇతర కుటుంబసభ్యుల గురించి ఆలోచించాలని కౌన్సిలింగు నిర్వహిస్తున్నారని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

కేజీబీవీ సిబ్బందికి సమ్మె కాలంలో జీతాలివ్వడం అభినందనీయం

ఏపీటీఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు బంకురు జోగి నాయుడు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : సమగ్ర శిక్ష ,కేజీబీవీ సిబ్బంది గత ప్రభుత్వ హయాంలో కలెక్టర్ ఆఫీస్ వద్ద చేసిన సమ్మె కాలానికి జీతాలు ఇవ్వడం అభినందనీయమని ఏపీటీఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు బంకురు జోగినాయుడు అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ సమగ్ర శిక్ష కేజీబీవీ సిబ్బంది సమస్యలపై ఇటీవల కాలంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి ఉత్తరాంధ్ర ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ తీసుకు వెళ్లడం జరిగిందన్నారు వెంటనే స్పందించిన మంత్రి సమ్మె కాలంలో జీతాలు ఇవ్వమని చెప్పడం జరిగిందన్నారు. అదేవిధంగా కేజీబీవీ సిబ్బందికి ఎం టి ఎస్ అమలు చేయాలని,అవుట్సోర్సింగ్ పిజిటిలను 120 మందిని కొనసాగేలా చర్యలు తీసుకోవాలని, ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ ప్రస్తావించడం జరిగిందన్నారు.కేజీబీవీ లో పనిచేస్తున్న ఒకేషనల్ గెస్ట్ లెక్చరర్లను కూడా ఎం టి ఎస్ మంజూరు చేస్తే కేజీబీవీ సిబ్బంది అందరికీ సమన్యాయం జరుగుతుందన్న విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు.

ధర్మవరంలో టిడిపి సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర-శృంగవరపుకోట రూరల్ : శృంగవరపుకోట మండలం ధర్మవరం గ్రామంలో ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఆదేశాల మేరకు లగుడు తిరుపతిరావు ధర్మవరం గ్రామంలో 300 సభ్యత్వాలు నమోదు చేయించారు. ఈ సందర్భంగా లగుడు తిరుపతి రావు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు కార్యకర్తలకు అన్ని విధాలుగా రక్షణ కల్పిసున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా సభ్యత్వం చేసుకున్న ప్రతి కార్యకర్తకు ధన్యవాదాలు తెలియజేశారు.

సవరణ బిల్లు ఆమోదం చెందకుండా న్యాయపోరాటం చేయాలి

విశాలాంధ్ర -విజయనగరం పోర్ట్: కేంద్ర ప్రభుత్వం లివక్ఫ్ చట్ట సవరణ బిల్లులి పేరుతో ముస్లింలు అల్లాహ్ మార్గంలో త్యాగం చేసిటువంటి లక్షల ఎకరాల భూములను, లక్షల కోట్ల ఆస్తులను జప్తు చేసుకునే దురుద్దేశంతో అడుగులు వేస్తుంది. చట్ట సవరణ పేరుతో ముస్లింల అధీనం నుండి వాటిని లాక్కొని, మనకు వాటిపై ఏమాత్రం హక్కు లేకుండా చేసి, వాటిని బడాబాబులకు అప్పనంగా అప్పజెప్పే అధికారిక కుట్ర జరుగుతుంది. అని లిపీసీసీ మైనారిటీ వైస్ చైర్మన్ %వీణ%. హుస్సేన్ షరీఫ్‌లి అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఐసిసి. అధ్యక్షులు మల్లీ కర్జున్ ఖరిగే ఏపీ సీసీ అధ్యక్షులు వైయస్ షర్మిల రెడ్డి ఆదేశాలు తో వక్ఫ్ చట్ట సవరణ వ్యతిరేకించడం జరిగిందని మన పూర్వికులు మన ముస్లిం సమాజ అభివృద్ధి మరియు బాగోగుల కోసం అల్లాహ్ మార్గంలో వక్ఫ్ చేసిన ఆ ఆస్తులను, అలాగే మన వక్ఫ్ బోర్డును మనం ఎలాగైనా కాపాడుకోవాలని ఆయన అన్నారు.ఎట్టి పరిస్థితుల్లోను ఆ సవరణ బిల్లు ఆమోదం చెందకుండా న్యాయ పోరాటం చేయాలని అవసరం అయితే అన్ని రకాల త్యాగాలు చేసి ఆ సవరణ బిల్లును అడ్డుకునేందుకు కాంగ్రెస్ పార్టీ.ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున్ ఖరిగే, రాహుల్ గాంధీ చెప్పడం జరిగిందని ఆయన అన్నారు. కార్యక్రమంలో అబ్దుల్ కరీం. ఎస్కె ఖలీల్. అబ్దుల్ రెహమాన్. ఎస్కె సమీర్. ఎస్కె మక్బూల్. సిలర్. నూరి బేగం ఎ.గఫ్ఫార్. కార్యకర్తలు పాల్గొన్నారు.

దుర్గమ్మ సన్నిదిలో పూజలు చేసిన లలితమ్మ

విశాలాంధ్ర -జామి: స్థానిక ఎస్‌కోట శాసనసభ్యురాలు కోళ్ళలలితకుమారి మంగళవారం విజయవాడలోని శ్రీకనకదుర్గ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసారు. ఆలయ అధికారులు అధికార లాంచనాలతో స్వాగతం పలికి అమ్మవారి పూజలను జరిపించారు. రాష్ట్రంలోని ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆమె కోరుకున్నారు.

14 నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

పోస్టర్లను ఆవిష్కరించిన కలెక్టర్

విశాలాంధ్ర- విజయనగరం ఫోర్ట్: జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నవంబరు 14 నుంచి 20వ తేదీ వరకు జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో నగరంలోని గురజాడ కేంద్ర గ్రంథాలయంలో నిర్వహి స్తున్నారు. వారోత్సవాలను జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ నవంబరు 14న ప్రారంభించనున్నారు. వారోత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ డా.అంబేద్కర్ మంగళవారం తన ఛాంబరులో ఆవిష్కరించారు. ఉత్సవాల్లో భాగంగా 14న బాలల దినోత్సవంగా, 15న మాదకద్రవ్యాలపై అవగాహన - పుస్తక పఠన ప్రాముఖ్యతపై కార్యక్రమాలు, 16న గ్రంథాలయ ఉద్యమ ప్రముఖులను స్మరించుకొనే కార్యక్రమాలు, 17న కవి సమ్మేళనాలు, సెమినార్‌లు, రచయితల సందేశాలు, 18న పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్, క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బి.లక్ష్మి తెలిపారు. 19న మహిళలకు వివిధ అంశాల్లో పోటీలు నిర్వహిస్తామన్నారు. 20న డిజిటల్ గ్రంథాలయాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో డి.పి.ఆర్.ఓ. డి.రమేష్, గ్రంథాలయ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

అన్నిరకాల ఆరోగ్య కార్యక్రమాల పోర్టల్ ల పై సమీక్ష

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: మంగళవారం రాష్ట్ర అదనపు సంచాలకులు డాక్టర్ అనిల్ కుమార్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయానికి ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. జిల్లాలో జరుగుతున్న అన్నిరకాల ఆరోగ్య కార్యక్రమాల పోర్టల్ ల పై సమీక్ష నిర్వహించడం జరిగినది, అందులో భాగంగా మాతృ మరణాలు, శిశు మరణాలు, ఆర్ సి హెచ్ పోర్టల్ పై సమీక్షించడం జరిగినది. జిల్లాలో ఆర్ సి హెచ్ పోర్టల్లో తక్కువ శాతం ఉన్నటువంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పర్యవేక్షించి వాటిని పూర్తిస్థాయిలో శతశాతం పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి సూచించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ పై సమక్షించి సర్వే వేగవంతం చేయాలన్నారు, డయేరియా, జ్వరాలు లేకుండా ఇంటింటి సర్వే చేయాలని ఆదేశించారుఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ కె. రాణి, జిల్లా వ్యాధి నిరోధక టీకా అధికారి డాక్టర్ ఆర్. అచ్యుత కుమారి, ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ఎస్. సూర్యనారాయణ, పిఓఎన్‌సిడి డాక్టర్ వి.వి.బి సుబ్రహ్మణ్యం, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.